# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 15, జూన్ 2025 16 పేజీలు




## నీట్ 2025 ఫలితాలలో రెజో మెడికాన్ ప్రభంజనం



16వ పేజీలో...


వరంగల్‌లో BiPC-NEET విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళాశాల

**RESO MEDICON**

**DOCTORS ACADEMY | JUNIOR COLLEGE**

*Exclusively for BiPC-NEET*

*A Legacy of Excellence - Years Together*

NEET-2021: 678 Marks — P.SAMSKRUTHI, H.No. 4205006367

NEET-2022: 660 Marks — D. SRIJA, App.No. 220410801441

NEET-2023: 635 Marks — B. SRIVARSHA, H.No. 4205080380

NEET-2024: 678 Marks — AMRUTH RAJ, H.No. 4205011182

NEET-2025

531 Marks — B. POOJA, App.No. 250410326379

505 Marks — R. PALLAVI, App.No. 250410239580

492 Marks — R. IKSHAVAR, App.No. 250410972752

471 Marks — ASMATHUNNISA, App.No. 250411193677

464 Marks — V. RITHVI, App.No. 250410748897

447 Marks — P. SRILEKHA, App.No. 250410656412

440 Marks — V.SIRICHANDANA, App.No. 250410966363

440 Marks — B.PRASHANTHI, App.No. 250410416891

437 Marks — N. AMRUTHA, App.No. 250411369638

429 Marks — M. SRUTHI, App.No. 250410489808

419 Marks — B. HANEESHA, App.No. 250410526846

410 Marks — P. RISHITHA, App.No. 250411279916

406 Marks — NIDA FARHEEN, App.No. 250410286237

402 Marks — M.RAMYASRI, App.No. 250410775848

401 Marks — PASHAMEE, App.No. 250410095586

401 Marks — P.SHANTHAN, App.No. 250410837681

*and many more....*

Opp: DIG Bungalow, Adalath, Hanumakonda.

Ph: 9154201130, 9154201134

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

- పీఆర్సీ ఫిట్మెంట్‌ను ప్రకటించాలి
- పెండింగ్ డీఏలు అన్ని విడుదల చేయాలి
- టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి



కొత్తగూడెం టౌన్, జూన్ 14 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని, ఉపాధ్యాయుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి పెండింగ్ బిల్లులను వెంటనే వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, సిపిఎస్‌ని రద్దు చేయాలని జీవో 317 బాధ్యత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్, పిఈటిపోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, ఈరోజు టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత పాల్వంచలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ కామన్ స్కూల్ విధానం కోసం ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేస్తుందని, టిపిటిఎఫ్ కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాలలో నిరంతరం నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి విసుగు చెందిన ఉపాధ్యాయులు, తీవ్ర అసంతృప్తితో ఉద్యమ బాటకు సిద్ధమవుతున్నారని వారు అన్నారు. బాధ్యత గల టిపిటిఎఫ్ కార్యకర్తలు సమ సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో నిర్మాణంపని విధానం అనే అంశంపై పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ రాజు, నిబంధనావళి విధాన పత్రం అనే అంశంపై రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎస్.పూర్ణచంద్రరావు, క్యాంపెయిన్లలో ఎదురయ్యే సమస్యలపై అవగాహనమండల కమిటీల నిర్వహణ అనే అంశంపై రాష్ట్ర పూర్వ కార్యదర్శి మరియు ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు ఎం.రామాచారి వక్తలుగా మాట్లాడారు. ఈ శిక్షణా తరగతులలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.విజయ్, జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, జిల్లా నాయకులు జె.రాంబాబు, బి.రమేష్, జి.కిషన్, జి.భాగ్య రావు, డి.ఉమాదేవి, వి.సరియా, ఎస్.కృష్ణ బాబు, ఎం.డి ఆసియా సుల్తానా, బి.ప్రసాద్ రావు, కె.మాధవరెడ్డి, గుమ్మడి సమ్మయ్య, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ పాల్గొని

# "ప్రతీ అడుగు పచ్చదనం" చేయాలి

- 45 లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలి
- నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో 60 చెరువుల నిర్మాణం పూర్తి
- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమావేశంలో సింగరేణి సీఎండీ బలరామ



కొత్తగూడెం, జూన్ 14 - (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ "ప్రతీ అడుగు పచ్చదనం" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని, దీనిలో అధికారులు, ఉద్యోగులు, స్థానికులు అందరూ పాల్గొనేలా ప్రత్యేక చొరవ చూపాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో వివిధ అంశాల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 675 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనిని విజయవంతం చేయడం కోసం ప్రతీ ఒక్కరూ తమకు సాధ్యమైనన్ని మొక్కలు నాటే విధంగా చొరవ చూపాలని కోరారు. "నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో భాగంగా మొత్తం 62 మినీ చెరువుల నిర్మాణంలో ఇప్పటికే 60 చెరువులు పూర్తవడం సంతోషకరమని, మిగిలిన చెరువులు కూడా మరో వారం లోపు పూర్తి చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా సమీప గ్రామాల్లో 43 చెరువుల్లో మట్టి పూడికలు తీయాలని నిర్ణయించామని, వీటిలో ఇప్పటికి కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయి. కనుక మిగిలినవి త్వరగా పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించడం కోసం ఇకపై సింగరేణి సంస్థ నుండి జి 14, జి 15 గ్రేడు గల బొగ్గు రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, దానికి బదులు జి 13 గ్రేడ్ బొగ్గును సరఫరా చేయటానికి తగు ఏర్పాటు చేయాలని జనరల్ మేనేజర్లను ఆదేశించారు. చిన్న తరహా పరిశ్రమల వారు తమకు కావలసిన తక్కువ మోతాదు బొగ్గును సింగరేణి ఏరియాలకు వచ్చి తీసుకువెళ్లడం అంత వెసులుబాటు కావడం లేదని గమనించబడిందని, వీరి సౌకర్యం కోసం హైదరాబాదుకు సమీపంలో ఒక బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. భూపాలపల్లి ఏరియాలోని భూగర్భ గనులలో సాండ్ స్టోయింగ్ కోసం గోదావరి నది నుండి ఇసుక సేకరణకు గాను వెంటనే క్వారీ ఏర్పాటుకు అనుమతులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ సి పి పి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు, కార్పోరేట్ నుండి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, ఏరియాల్లోని జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



## రక్తదానం, అవయవదానం చేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత

- డాక్టర్ నాగరాజు

కొత్తగూడెం టౌన్, జూన్ 14 - (ప్రభాతవార్త):




ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా సింగరేణి గర్ల్స్ హై స్కూల్ లో శనివారం యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త దాతలను సన్మానించడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కొత్తగూడెం లోని ప్రముఖ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, ప్రతి ఒక్కరు అవయవ దానం చేయుటకు ఓ బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని, యువతకు ప్రోత్సహిస్తున్న, యువతకు మార్గదర్శకంగా ఉన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జరపల బాలు ను అభినందించారు. అలాగే, ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని, దీనిని ఓ ఫ్యాషన్ గా తీసుకోవాలని దీనికి గాను తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఔ. బాలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, యోగ గురువు గుములాపురం సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూల్ సింగ్, ముజాహిదీన్, రాజేష్, జుబ్బు, సరిత, మునీలా, నిరంజన్, అజీమ్ ఖాన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 6494 కేసుల పరిష్కారం

కొత్తగూడెం టౌన్, జూన్ 14 - (ప్రభాతవార్త): జిల్లా వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 6494 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ తెలిపారు. కొత్తగూడెంలో సివిల్ కేసులు 9, 4మోటార్ వాహన ప్రమాద కేసులలో 16 లక్షల పరిష్కారం అయింది. క్రిమినల్ కేసులు 3658, పీఎలోసీ కేసులు బ్యాంకు కేసులు 115, సైబర్ క్రైం కేసులు 103 మొత్తం 3934 కేసులు పరిష్కారం అయ్యాయి. ఇల్లెందు కోర్టులో సివిల్ కేసులు 3, క్రిమినల్ కేసులు 389, పీఎల్‌సీ కేసులు 159 మొత్తం కలిపి 551 కేసులు పరిష్కారం అయ్యాయి. భద్రాచలం కోర్టులో క్రిమినల్ కేసులు 1078, పీఎల్‌సీ కేసులు 168, మొత్తం పరిష్కారమైన కేసులు 1246. మణుగూరు కోర్టులో క్రిమినల్ కేసులు 763 ప రిష్కారం అయ్యాయి.

## సింగరేణి డైరెక్టర్ (పా)గా గౌతమ్ పోట్రు బాధ్యతలు స్వీకరణ

కొత్తగూడెం, జూన్ 14 - (ప్రభాతవార్త): సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా నియమితులైన శ్రీ గౌతమ్ పోట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పోట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం. సుభాని మరియు జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



# నైపుణ్య శిక్షణలతో మహిళలకు ఉపాధి

**-సబ్ ఇన్‌స్పెక్టర్ జి.అరుణ్**

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



నైపుణ్య శిక్షణ తరగతుల ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు మెరుగుపడతాయని నర్సంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ జి.అరుణ్ అన్నారు. శనివారం ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వరంగల్ సహకారంతో ప్రతిభా స్వచ్ఛంద సంస్థ నర్సంపేట వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సబ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పేదరికం నిర్మూలించడానికి ముఖ్యంగా గృహహింస, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నిర్మూలించడానికి వారికి ఉపాధి మార్గాలు అనేవి చాలా ముఖ్యమని కావున ఉపాధి మార్గాలను ఎంచుకునే రీతిగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచిదని మహిళలందరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా ఏదైనా సమస్య ఎదురైతే తప్పనిసరిగా పోలీసు సేవలు, స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియా మేనేజర్ రమేష్ కోరె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక ప్రగతి ఎంతో ముఖ్యమని, వ్యక్తిగత భద్రత అనేది కూడా అంతే ముఖ్యమని కావున ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా ఆర్థిక అభివృద్ధి సాధించడానికి బ్యాంకుల ద్వారా అమలు పరుస్తున్న స్కీములను సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, సాంఘీక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం.అజయ్‌కుమార్, యూత్ అంబాసిడర్స్ దోమ మధుమతి, భాగోచి దేవిక, బొడ్డు అమర్నాథ్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రాజీ మార్గమే రాజా మార్గం

**-సబ్ జడ్జి వరుధిని**

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



నర్సంపేట కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ యొక్క లోక్ అదాలత్‌లో తాలూకా లీగల్ సర్వీస్ అతారిటీ చైర్మన్, సబ్ జడ్జి వరుధిని మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో రాజీ పడటం ద్వారా కేసుల నుండి పరిష్కారం పొందవచ్చునని లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి బోఇడిపల్లి చంద్రప్రసన్న, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ లక్ష్మినారాయణ, ఏపీపీ, ఏసీపీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లోక్ అదాలత్ మెంబర్ మోటూరి రవి, లీగల్ సర్వీస్ అతారిటీ న్యాయవాది దొంతి సాంబయ్య, న్యాయవాదులు తండ సారంగపాణి, రహీముద్దీన్, కొమ్ము రమేష్, పుట్టపాక రవి, అంబటి రాజ్‌కుమార్, పానుగోటి అజయ్, బొద్దుపెల్లి అజయ్, కందకట్ల వీరేష్, పందుగ శ్రీనివాస్, అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఎస్ఐలు, బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్న ప్రభుత్వాలు

**-అఖిల భారత ఐక్య రైతు సంఘం**

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి**

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



దేశంలో నరేంద్రమోడి రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతూ రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఎఐయుకెఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా వరంగల్ రోడ్డు నుండి ఐఎంఏ హాల్ వరకు రైతు కూలీలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు మైదంపాణి అధ్యక్షతన బోగా శ్రీరాములు(మాధవన్న) నగర్, ఐఎంఏ హాల్‌లో మహాసభ జరిగింది. సభ ప్రారంభానికి ముందు మైదం పాణి జెండా ఆవిష్కరణ చేయగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి రైతాంగ అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పాలకులు కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి వ్యవసాయ రంగంలో రైతు వ్యతిరేక సంస్కరణాలు తీసుకువస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మోడి ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లి దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నాడన్నారు. పాలకులెందరు మారిన రైతాంగ బాధలు మాత్రం మారటం లేదన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, ఆయుర్వేద డా.కృష్ణారావులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

చెన్నారావుపేట, జూన్ 14, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని అక్కలచెడ గ్రామ శివారు రామ్‌సింగ్‌తండా కట్టయ్యపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల మంజూరిని పట్టించుకోలేదన్నారు. ఎంతో మంది పేదలు ఇండ్ల కోసం ఎదురు చూశారన్నారు. అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో కళ నెరవేరుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న నాయక్, భూక్య సురేష్, బాదావత్ వీరు, బాదావత్ పెద్దవీరు, గంట వీరన్న, భూక్య బీమానాయక్, భూక్య రాజు, ఆకుల అశోక్, పూల్‌సింగ్, వీరు శివ, సయాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇండ్లకి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని 601/1 ప్రభుత్వ భూమిలో నిలువ నీడ లేని పేదలు గత 5 సంవత్సరాలకు పైగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వీరికి నీళ్ల సౌకర్యం లేక ఇబ్బంది పడుతుంటే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే సహకారంతో గెలిచిన వెంటనే పేదలు నివాసం ఉండే ప్రాంతంలో బోరు వేయడం జరిగిందన్నారు. కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వర్షాకాలం వచ్చిందంటే తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పాములు, కీటకాలతో పేదలు సహవాసం చేస్తున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులకు పట్టాల కోసం అనేక సార్లు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. కావున తమరు స్పందించి పేదలు వేసుకున్న ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించి ఇండ్ల పట్టాలు ఇప్పించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, జగన్నాథం, కార్తిక్, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి హైస్కూల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, జూన్ 14, ప్రభాతవార్త



నెక్కొండ పట్టణం రామాలయం వీధిలో తాటిపత్రి అంజన్‌రెడ్డి, కే.మధుకర్ రెడ్డి, ఆర్ ఆనంద్‌రావులు నూతనంగా ఏర్పాటు చేసిన మాంటిస్సోరి హైస్కూల్‌ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, చల్లవెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్ల వెంకటసుబ్బారెడ్డి, ఇదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఓబిసి మండల అధ్యక్షులు మాదటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో లేమని ఎవరు అధైర్యపడవద్దు

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

సంగెం, జూన్ 14, ప్రభాతవార్త



అధికారంలో లేమని ఎవరు కూడా అధైర్యపడవద్దని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం పల్లార్‌గూడ పరిధిలోని వీఆర్ఎన్ తండా గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు గుగులోతు వెంకటరామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంలో శనివారం రోజున చల్లా ధర్మారెడ్డి వీఆర్ఎన్ తండాకు వెళ్లి వెంకటరామ్ మృత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధిగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు తీసివేసివేయడంతో బిఆర్ఎస్ నాయకుడు గుగులోతు బాలాజీని పరామర్శించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి వెంట వచ్చిన కార్యకర్తలు, నాయకులతో ఆయన కొద్దిసేపు వారితో ముచ్చటించారు. నేటి పరిస్థితిల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్యపడవద్దని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్థానిక సర్పంచ్, ఎంపీటీసీల ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడే ప్రతి ఒక్క కార్యకర్త నుండి మొదలుకొని గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ధైర్యంగా ముందుకు పోవాలని పరకాల నియోజకవర్గంలో సర్పంచ్, ఎంపీటీసీల స్థానాలను అధిక సంఖ్యలో గెలిపించే బాధ్యతతో ఛాలెంజ్‌గా తీసుకోవాలని అవసరమైతే నేనే స్వయంగా గ్రామల్లో పర్యటిస్తానని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా చూసుకుంటానని ఆయన కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించారు. త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని రాష్ట్రంలో రైతు భరోసా నాలుగు ఎకరాల వరకే వేసి చేతులు దులుపుకున్నారని నాలుగు ఎకరాలపైన రైతు భరోసా వేయకుండా తప్పించుకున్నారని ఆయన తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుండి రైతు భరోసా పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందని నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా సంపూర్తిగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతుందని అందుకు నాయకులు, కార్యకర్తలు సహనంతో ఉండాలని ఆయన వారిలో మనోధైర్యం నింపారు. సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, పులుగూరు సాగర్‌రెడ్డి, పెండ్లి పురుషోత్తం తదితరల నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# కాటారం వార్త

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

కాటారం, జూన్ 14, ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శుల సమస్య లు పరిష్కరించాలనిడివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయని, కార్యదర్శుల్లో ఎక్కువ శాతం మంది యువతీ, యువకులే ఉన్నారని అన్నారు. రోజు రోజుకి రాష్ట్రంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వాళ్లకు సమస్యలు పెరుగుతూ, పెనుముప్పుగా మారుతున్నాయని, దీనివల్ల వారు తీవ్ర ఒత్తిళ్లకు ఇబ్బందులకు గురవుతున్నారని అప్పులు చేసుకుంటూ ఉద్యోగాల్ని కొనసాగించే పరిస్థితి ఉందంటూ, ఇప్పటివరకు కనీసం జాబ్ చార్ట్ లేకపోవడం చాలా బాధాకరమని కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్ల సమస్యలు పరిష్కరించబడతాయని వాళ్ళు ఎంతో ఆశించారని కానీ ఇప్పటివరకు ఒత్తిళ్లు తప్పితే ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదని అన్నారు. గ్రామపంచాయతీలో ట్రాక్టర్లను నడిపే పరిస్థితిలో కార్యదర్శులు లేరని తక్షణమే గ్రామపంచాయతీలోకి నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యదర్శులకు జాబ్ చార్ట్ వల్ల ఆర్థిక సమస్యలు తీరే విధంగా వచ్చే విధంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పని భారాన్ని తగ్గించే విధంగా పని ఒత్తుళ్లను తగ్గిస్తూ ఉద్యోగాన్ని నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి వారిని కాపాడుకోవాలని సూచించారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యల పైన ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

## విద్యుత్ అధికారుల మోబైల్ నంబర్ల మార్పు

**-విద్యుత్ శాఖ ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి**

మహముత్తారం, జూన్ 14, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలో విద్యుత్ అధికారులు, సబ్‌స్టేషన్‌ల మోబైల్ నంబర్‌లు మార్పు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ మహముత్తారం ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 33/11కేవీ బోర్లగూడెం సబ్‌స్టేషన్ మోబైల్ నంబర్ 8712486752, 33/11కేవీ మహముత్తారం సబ్‌స్టేషన్ మోబైల్ నంబర్ 8712486753, మహముత్తారం విద్యుత్ శాఖ ఏఈ మోబైల్ నంబర్ 8712486754, మహముత్తారం లైన్ ఇన్స్‌పెక్టర్ మోబైల్ నంబర్ 8712486755 అని తెలిపారు. కావున పైన పేర్కొన్న సంబంధిత నంబర్‌ల అధారంగా విద్యుత్ శాఖ సమాచారం నిమిత్తం సంప్రదించవచ్చని విద్యుత్ శాఖ మహముత్తారం ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్ అమలుచేయాలి

**- మణుగూరు ఏరియా డీజీఎంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14 :

సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్‌లో వేతనాలు జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు ఇయ్యాలని ప్రశ్నించడమే తప్పా..?

**-బానిసలకు అవమానం ఏంటో తెలియదన్నదానికి నిదర్శనం కాంగ్రెస్ నాయకులు..!**

**-బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**

కాటారం, జూన్ 14, ప్రభాతవార్త



కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకే పదవులు ఇయ్యాలని ప్రశ్నించడమే తప్పా అని, బానిసలకు అవమాన భారం ఏంటో తెలియదన్నదానికి నిదర్శనం కాంగ్రెస్ నాయకులు అని బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అన్నారు. శనివారం కాటారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల యొక్క హక్కులను వారు పొందాలని వారి గురించి మాట్లాడిన పుట్ట మధు పట్ల అనుచితంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, మీ పదవుల గురించి మీరు కూడా అడగలేని ధీనస్థితిలో బానిసలుగా ఉన్నారని, బానిసలకు అవమానం విలువేందో తెలియదని ఎద్దేవా చేశారు. పుట్ట మధు ఎప్పుడు మాట్లాడిన నియోజకవర్గ ప్రజలతో, తనకు ఉన్న సంబంధం ఓటు సంబంధం కాదని పేగు సంబంధం అని, ఆ సంబంధంలో భాగమే అందరూ కష్టపడిన నాయకులకు పదవులు రావాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పదవులన్నీ అలంకారప్రాయంగానే ఉన్నాయని అన్నారు. పార్టీ కోసం వాళ్ళ తండ్రి నుండి ఇప్పటివరకు కష్టపడిన వారికి పదవులు రావాలని చెప్పాడే కానీ, ఎవరిని ఆయన కించపరచలేదన్నారు. అంతగా మీకు పదవులను పొందడం ఇష్టం లేకుంటే ఆ పదవులను మీ సారు కుటుంబ సభ్యులకే ఇచ్చుకొని, వాళ్లనే పదవులలో కూర్చోబెట్టమని మీ సారును వేడుకోండి అని కాంగ్రెస్ నాయకులకు హితబోధ చేశారు. బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ చూస్తే వారు లోలోపల కుమిలిపోతూ కూడా, వారి ఎమ్మెల్యే బాధకు వచ్చి, ఏదో ఒక పదవి పొందాలని, అది రావాలంటే ఇప్పుడు మాట్లాడాలని కష్టపడుతూ మాట్లాడినట్టు ఉందని, అధికారం వచ్చి 15 నెలలైనా ఇప్పటివరకు నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీలను నింపకపోవడం ఎవరికి ఇయ్యకపోవడంతో అడగాలని ధైర్యం చేసిన కాంగ్రెస్ నాయకులు ఎవరూ లేరని ఒకవేళ అడుగుతే పార్టీలకు వెళ్లి ఎక్కడ వాళ్ల సారు వెళ్లిపొమ్మంటాడు అనే భయంతో మగ్గిపోతున్నారని అన్నారు. గుర్తెరిగిన పుట్ట మధు కష్టపడిన వారందరికీ పదవులు ఇయ్యాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కొందరు మాట్లాడుతూ..రాజా గృహను ముట్టడి చేస్తామని అన్నదాన్ని గుర్తుచేస్తూ వారిని ఉద్దేశిస్తూ మీరు రాజగృహను ముట్టడి చేయాలని స్వాగతించారని, అలా అయినా మీకు రాజ గృహ అంటే ఏంటి అది జ్ఞానం బండాగారమని, దానివల్లనే మీ బానిసత్వం కొంత తొలిగిపోతుందని గుర్తు చేశారు. ఏకవచనం తోటి పుట్ట మధును ఎంపీపీ, జడ్పిటిసి అని మాట్లాడినప్పుడు ఖచ్చితంగా మేము మీ నాయకుడిని దుద్దిల్ల శ్రీధర్ అనే శీను అనే పిలుస్తాం అన్నారు. ఎందుకనగా ఆయన ఎలక్షన్ అఫిడవిట్లో శ్రీధర్ అనే ఉంటుంది కావాలంటే వెళ్లి చూసుకోండి అంటూ గుర్తు చేశారు. శ్రీధర్ అని పిలవడంలో ఎలాంటి తప్పు లేదని సమర్థించారు. తండ్రి కొడుకులు 40 సంవత్సరాల పరిపాలనలో సొంత మండలం కాటారానికి ఒక బస్టాండ్ కట్టించలేని అసమర్థుడు ఇక్కడి పాలకూలని, ఈరోజు కూడా కాటారం సెంటర్లో వర్షానికి బస్సుల కోసం ప్రజలు చిన్న పిల్లలను పట్టుకొని రోడ్లమీద నిలబడ్డారని ఇదా మీరు చేస్తున్న అభివృద్ధి అని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ..సార్ల నుండి పనులు రావడంతో గుర్తింపు వచ్చిందని ఆగమేఘాల మీద ప్రెస్ మీట్ పెట్టి మా నాయకుడిని వలనన్న చేసి మాట్లాడాలని చూసిన కాంగ్రెస్ నాయకులకు, ఆకాశం మీద ఏదో వేయాలని చూస్తే అది మీ ముఖం మీరే పడుతుందని గుర్తు చేశారు. మీ తమ్ముడు పార్టీ కోసం ఏ విధంగా కష్టపడ్డాడు, ఎక్కడ ధర్నా చేశాడు, ఎక్కడ ప్రజల కోసం పోరాడాడు, ఎప్పుడైనా జైలుకు వెళ్లాడా, ఎందుకు తమ్మునికి పదవి ఇప్పించుకున్నావని మానాయకుడు అడిగాడు అని గుర్తు చేశారు. మా నాయకుడు మాట్లాడింది మీకు పదవులు రావాలనే కదా. మీకు పదవులు పొందడం ఇష్టం లేకుంటే వదిలేయండి అంతేగాని మీకోసం మాట్లాడిన నాయకుడిని ఎందుకు బహిరంగంగా విమర్శిస్తారన్నారు. మంచిగా స్వీకరిస్తే స్వీకరించండి లేదంటే వదిలేయండి మంచి చెప్పిన వారిని దూషించకండి అని సూచించారు. నాయకులు మానేం రాజబాబు గారు మాట్లాడుతూ..కాటారంలో విచ్చలవిడిగా ఇసుక లారీలు నడుస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్న, బాధితుడు కాటారం మండల కేంద్రవాసి రవికి రెండు కాళ్లు పోయిన ఏ కాంగ్రెస్ నాయకుడు ఇప్పటివరకు పరామర్శించలేదని, ఆయన చికిత్సకు కావలసిన డబ్బులు చందాలు వేసుకొని వసూలు చేసి మరి ఊరు ప్రజలు సహాయపడ్డారని, ఈ ప్రాంతం నుండి 24 గంటలు ఇసుకను అమ్ముకుంటున్న ఎమ్మెల్యే కుటుంబం ఎందుకు ఆదుకోవడం లేదని అన్నారు. అదే ధన్‌వాడలో చనిపోయిన వ్యక్తికి వెంబడే టిజిఎండిసి నుండి డబ్బులు ఇప్పించారని గారెపల్లి వాసికి ఎందుకు ఇప్పించ లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఈ నియోజకవర్గంలోని అభివృద్ధిపై మీ నాయకుడిని దృష్టి పెట్టమని, మీ నాయకునికి ఎలా అభివృద్ధి చేయాలో మేము చెప్పినట్లు చేయమనండి లేదా మీరైనా చెప్పండి అని సూచించారు. సమావేశంలో కొండగొర్ల వెంకటస్వామి, ఉప్పు సంతోష్, కొండపర్తి రమేష్, రజాకర్, పైడాకుల మహేందర్, సతీష్, సంపత్, నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

కాటారం, జూన్ 14, ప్రభాతవార్త

నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణ యజమానులు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగు మందులను సరఫరా చేసే వారిపై గట్టి నిఘాను ఉంచడం జరిగిందని, కావున అలాంటి నిషేధిత వ్యాపారాలు చేస్తున్న వారిపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేయాలని డిఎస్పీ సూర్యనారాయణ రైతులకు సూచించారు.




## బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్లకు పుట్ట శైలజ పరామర్శ

కాటారం, జూన్ 14, ప్రభాతవార్త



కాటారం మండలంలో పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ మున్సిపల్ ఛైర్‌ఫర్సన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైలజ శనివారం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాటారం మండలంలోని రేగులగూడెం మాజీ ఎంపిటీసీ బండం రాజమణి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటి వెళ్లి పుట్ట శైలజ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడగి తెలుసుకున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల మహిళా అధికార ప్రతినిధి బొల్లం రజిని అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. పరామర్శ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, నాయకులు వంగల రాజేంద్రచారి, జక్కు శ్రవణ్, కొండపర్తి రమేష్, తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేద్దాం, ప్రాణాలను కాపాడుదాం ఆరోగ్యంగా ఉందాం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 14:*

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి,బ్లడ్ డొనేషన్ మోటివేటర్ కోడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానంపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లైవ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సెక్రటరీ మరియు రక్తదాత ఐన(48 టైమ్స్ వీ్ ) శ్రీనివాసరావు వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి, సామాజిక సేవకు ఒక చిహ్నమని దీనివల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారము అవుతామని, రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి హాని లేదని పైగా మనకు కొత్త సేల్స్ వచ్చి ఆక్టివ్ గా ఎనర్జిటిక్ గా ఉంటామని హార్ట్ బీట్ కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని, దీంతో పాటు వివిధ రకాల బి పి,హెచ్ ఐ వి, మలేరియా, హైబ్రిటీస్ బి తదితర టెస్టులు ఫ్రీగా చేర్చుకోవచ్చని అన్నిటికంటే ముఖ్యంగా ఆత్మ సంతృప్తి కలుగుతుందని తద్వారా మనము ఉత్సాహంగా గా ఉంటామని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని కనీసం సంవత్సరానికి ఒక్కసారి (బర్డ్ మ్యారేజ్ డే లేక ఏదైనా ఒక మంచి సందర్భంగా ) రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు




కాపాడచ్చని రక్తము ఫ్యాక్టరీలలో, ల్యాబ్లలో తయారు చేసే వస్తువు కాదని ఇది మానవత్వం గల వ్యక్తులు ఇస్తేనే ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చు అని ముఖ్యంగా అత్యవసర పరిస్థితులలో, క్యాన్సర్, ఆపరేషన్లలో, తల సేమియా బాధితులకు రక్తం అందక చనిపోతున్న వారు ఉన్నారని కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత స్పందించి రక్తదానం చేయాలని కోరారు. దీని ఉపయోగాలను ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి ఎక్కువ మంది రక్తదానం చేసే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కూడా రక్తం దొరకక చనిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నవ్య శ్రీ, మిన్ను , దేవిశ్రీప్రసాద్ , సాకేత్ సాత్విక్ ,హేమంత్, చిరంజీవి మరియు వరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ I డిపో నూతన కమిటీ

*జూన్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్1 డిపో అధ్యక్షులుగా దుంపెటి యాదగిరి, సెక్రటరీగా పోతరాజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ అధ్యక్షులు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో 140625 శనివారం రోజు ఎన్నికలు జరిగాయి. డిపో చీఫ్ అడ్వైజర్ రాతిపల్లి సాంబయ్య, అధ్యక్షులుగా దుంపెటి యాదగిరి, డిపో సెక్రటరీగా పోతరాజు రమేష్ లను జిల్లా కమిటీ ప్రకటించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పున్నం సంతోష్ కుమార్, మిట్టపెల్లి సవిత, ఉపాధ్యక్షులుగా పీకే. స్వామి, మల్లెబోయిన వేణు, డిపో గ్యారేజీ సెక్రెటరీగా శ్రీపాల్, జాయింట్ సెక్రటరీ మోరే శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రటరీ మంద రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కేకే. స్వామి, మంద రాజు తదితరులు ఎన్నికైనట్లు వేణు, సాంబయ్య తెలిపారు. ఈ



సందర్భంగా ఆర్టీసీ వరంగల్ 1 డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా కార్మికులను ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య గారు మాట్లాడుతూ... ఈనెల జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు 8వ, రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ శివరాత్రి దుర్గయ్య , జిల్లా కమిటీ చీఫ్ అడ్వైజర్ శ్రీ ఎం. ఎస్. రావు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

*పరకాల జూన్ 14 (ప్రభాత వార్త)*

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ తెలంగాణ ఉద్యమ కమిటీ జిల్లా కన్వీనర్ మారేడుగొండ భాస్కర చారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిత్రమైపోయాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు.ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు 30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది ఉద్యమకారులలో సగం మందికే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఆర్థిక సాయం చేసిందని, మిగతా ఉద్యమకారులకు ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 100 ఎకరాలలో అమరవీరుల స్మృతివనం ఏర్పాటు చేయాలన్నారు. అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు 50 శాతం సబ్సిడీతో కూడిన కోటి రూపాయల వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలన్నారు.రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

*విద్యాసాగర్పరకాల జూన్ 14 (ప్రభాత వార్త)*

విద్యార్థులు చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని వివిఆర్ కాంప్లెక్స్ లో సాధన ఐడియల్ సొసైటీ, శ్రీ అక్షర కంప్యూటర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి అయిన సందర్భంగా,సాధన సొసైటీ అధ్యక్షుడు పొగాకుల రాధాకృష్ణ అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగబండి విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేసిన సాధన ఐడియల్ సొసైటీ సభ్యులను అభినందించారు.ఇటీవల కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయాన్ని గడపడం వల్ల అనేక మానసిక రుగ్మతలు ఏర్పడుతున్నాయని, అవసరం మేరకే స్మార్ట్ ఫోన్ ఉపయోగించాలని, స్క్రీన్ టైమును తగ్గించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగాక సమాజం కోసం తిరిగి చేయూతను అందించాలని, అది మన సామాజిక బాధ్యత అని తెలిపారు. 40రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్ బహుమతులు , జ్ఞాపికలు అందజేశారు. ప్రథమ స్థానంలో సాహిత్య, ద్వితీయ స్థానంలో సాగరిక , మోన్య. ఎంపికయ్యారు.అనంతరం పరకాల సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులు వీలైనంతవరకు స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అప్పుడే జీవిత లక్ష్యాలకు దగ్గర అవుతారని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా ఆన్ లైన్ తో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ మేరకు సాధన సొసైటీ అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. 40 రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ , మెమో లతో పాటు, కంప్యూటర్ శిక్షణ మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ బోధకులు బి అనుదీప్, సాధన ఐడియల్ సొసైటీ ఆర్థిక కార్యదర్శి సుద్దాల రంజిత్, కార్యవర్గ సభ్యులు పల్నాటి రాజేందర్, సభ్యులు నడిగొట్టు శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

*పరకాల జూన్ 14( ప్రభాత వార్త)*

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రి వర్గ విస్తరణ చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి, బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా కులాల వారిగా జనాభా ప్రాతిపదికన కిత్నా ఆద్మీ హై ఉతున రోటీ దేనేక హై అని చెప్పి పదవులు ఇవ్వడం హర్షణీయమని చెప్పారు. మంత్రి వర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందన్నారు.

# గంజాయితో నలుగురు వ్యక్తులు అరెస్టు

*.శాయంపేట, జూన్ 14,(ప్రభాతవార్త)*



ప్రభుత్వ నిషేధిత గంజాయితో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు తెలిపారు.శనివారం శాయంపేట పోలీస్ స్టేషన్ లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ మేరకు సిఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఆరేపల్లి గ్రామంలో స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వాటర్ ట్యాంక్ వద్ద అనుమానాస్పదంగా నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకొని విచారించగా 1,కేజీ 100 గ్రా,, ల ఎండు గంజాయి వారి వద్ద దొరికినట్లు పేర్కొన్నారు. దాని విలువ సుమారు 55,000 ఉంటుందని వెల్లడించారు. నిందితులు శాయంపేట మండల కేంద్రానికి చెందిన అంగునూరి రోహిత్,గోవిందు సృజన కుమార్,మారపల్లి నితీష్, ఆత్మకూరు గ్రామానికి చెందిన కక్కు అఖిల్ గా గుర్తించినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని సిరోంచ ప్రాంతానికి చెందిన కృష్ణ అను వ్యక్తి నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధర అమ్మెక్రమంలో పోలీసులకు పట్టుబడ్డట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐతో పాటు ఎస్ఐ జక్కుల పరమేష్,దామెర ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది సతీష్,శ్రీనివాస్,రాజు ఉన్నారు.

# ఫాత్ ఫైండర్ పాఠశాలలో కొవ్వొత్తుల ర్యాలీతో సంతాపం

*ఐనవోలు, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన ఘోరమైన విమాన ప్రమాదంలో అనేక మంది అమా యక ప్రజలు తమ ప్రాణాలను కో ల్పోయిన హృదయవిదారకమైన ఘటన పట్ల శనివారం మండల కేంద్రంలో గల ఫాత్ ఫైండర్ పాఠ శాలలో ఘన నివాళి అర్పించి కొ వ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,ప్రిన్సిపాల్ సుభా నుద్దీన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది మోనం పాటించి కొవ్వొత్తులు వెలిగించి ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు ధై ర్యం,ఆదరణ కలగాలని వారు ఆ కాంక్షి ంచారు.

# రేషన్ షాపుల్లో ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల బియ్యం రావాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్**



**ములుగు, జూన్ 14, ప్రభాతవార్త:** రేషన్ షాపుల్లో ఒకసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల బియ్యం రావాలని సిపిఐ ములుగు జిల్లా నాయకులు అంజద్ భాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో ఆయా రేషన్ షాపుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని. ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వడం మూలంగా. ప్రజలు వినియోగదారులు గంటల తరబడి రేషన్ దుకాణాల వద్ద నిలబడాల్సి వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం చౌక ధరల బియ్యాన్ని వినియోగదారులు ప్రజలు ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల రేషన్ బియ్యం వచ్చే విధంగా ఎలక్ట్రానిక్ యంత్రాన్ని అప్డేట్ చేయాలని సివిల్ సప్లై అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్. అన్ని రేషన్ దుకాణాల ముందు ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి వేచి చూస్తూ నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపించారు. కావున ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఎలక్ట్రానిక్ యంత్రాన్ని ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల బియ్యం వచ్చే విధంగా అప్డేట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికే సబ్సిడీల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చక్కెర కిరోసిన్ తదితర నిత్యవసరాల సరుకులను ఎత్తివేసి ప్రజలను మోసం చేసిందన్నారు. కావున కేరళ ప్రభుత్వం మాదిరిగా రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు ప్రతినెల అందించాలని ఆయా ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. లేనిచో ప్రజలను వినియోగదారులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల రాజు బోడ రమేష్ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైవేల వెంట ఉన్న దాబాల యజమానులు పోలీసుల నిబంధనలు పాటించాలి


**హోటల్స్ దాబాల పరిసరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి..**

**దాబాలు హోటల్స్లో ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు..**

**వాహన యజమానులను గైడ్ చేయటానికి సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలి..**

**అనుమానిత వ్యక్తులు వాహనాలు దాబాల వద్దకు వచ్చినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




*నల్లగొండ ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:* జిల్లాలో హైవేల వెంట ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వాహకుల యజమానులు పోలీసు ల సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హైవే ల వెంట ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వాహకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. దాబాలు, హోటల్స్ ల యజమానుల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వారితో మాట్లాడుతూ ప్రతి హోటల్, దాబాలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతా యని సీసీ కెమెరాల ప్రాముఖ్య తను వివరించారు. అలాగే హోటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హోటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వాహనాల రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు హోటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని...వాహనదారులకు తగు సూచనలు తెలియ జేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహన దారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. ఎవరి మీదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. దాబాలు, హోటల్స్ లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి హోటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని ,డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్పి సీఐ రాము, యస్.ఐ సైదులు, హోటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం.

**జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి.**



**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 14.** నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టి ప్రోలు యాదగిరి బంకాపురంలో మాట్లాడుత గ్రామంలో 74 మజ్జిగ పంపిణీ చేసిన అమ్మ నాన్న ఫౌండేషన్ అభినందనీయమని అన్నారు బంకపురం గ్రామానికి చెందిన నిడమనూర్ మోడల్ హైస్కూల్లో ఎస్ఎస్సి ఫలితాల్లో ర్యాంకు సాధించిన బండారు పూజిత, హైస్కూల్లో సాధించిన బూడిద కీర్తన, గురుకుల కళాశాలలో సెకండ్ ఇయర్ లో 980 మార్కులు సాధించిన బుషి పావని లకు ఒక్కొక్కరికి 10,000/ రూపాయలు చొప్పున. భవిష్యత్తు చదువుల నిమిత్తం నగదు ప్రోత్సాహము అందజేయడం జరిగింది. విక లాంగుడికి అది చూపి అతనికి పారితోష్కం అందజేశారు అనంతరం మజ్జిగ పంపిణీదాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, శ్రీనివాసరావు, గుండా లింగయ్య, బండారు రామయ్య, సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.

# త్రివిధ దళాల సైనికులకు మనం సైతం దేశం కోసం ర్యాలీ

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 14*





నిడమనూరు మండల కేంద్రం లో పార్టీలకు కుల మతాలకు అతీతంగా, యువకులు, మేధావులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ జెండాలు పట్టుకొని, ర్యాలీ తీస్తూ మనం సైతం దేశం కోసం త్రివిధ దళాల సైనికుల కోసం, వందనాలు, నినాదాలు శనివారం నిడమనూరు పట్టణంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎదుళ్ల వినిల్ రెడ్డి , వెంకట్ నారాయణ రెడ్డి, బాలకోటి రెడ్డి శేఖర్ రెడ్డి, బత్తుల సూరయ్య బొల్లం శ్రీనివాస్, ఉన్నం ఈశ్వర్, సాయి,విజయ భాస్కర్, చావల వెంకటరెడ్డి, అట్టెం రవీందర్, సైదులు, మహేష్ పులేటి, మహేష్ శంకర్, శివ కృష్ణ, సోమ రవు శ్రీనివాస్ తుకారం తదితరులు పాల్గొన్నారు.




# నేడు బర్కతి కథల పుస్తకావిష్కరణ

*చిట్యాల రూరల్, జూన్ 14, ప్రభాతవార్త :*




చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు, కవి, రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య రచించిన **బర్కతి** కథల పుస్తకాన్ని నేడు (ఈనెల 15న) నల్లగొండలోని యూటీఎఫ్ భవన్ లో ఉదయం 10 గంటలకు ప్రముఖ సాహితీవేత్తలు, గ్రంథావిష్కర్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించ నున్నారని సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, పుస్తకావిష్కరణ సమన్వయ కర్త బండారు శంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు మేరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, డాక్టర్ పగడాల నాగేందర్, శీలం భద్రయ్య హాజరుకానున్నారని, జిల్లాల్లోని కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

*పెద్దవూర జూన్ 14 ప్రభాతవార్త*

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ జానారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పెద్ద వూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ జానారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు మెరుగైన సౌకర్యాలను కల్పించి విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రారంభమైనాయని, ప్రారంభం నాటికి విద్యార్థులకు అందాల్సి న ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు న కాలంలో అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. పాఠశాలలు పునః ప్రారంభప్రభ అయ్యేనాటికి పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయుల రేషియోని మైంటైన్ చేయాలని నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు సకాలంలో అందించాలని, దే స్కాలర్స్ కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించాలని ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుందని చెప్పారు.

# కెవిపిఎస్ జిల్లా తరగతులను జయప్రదం చేయాలి

*పెద్దవూర జూన్ 14 ప్రభాతవార్త*



ఈనెల 22, 23వ తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా తరగతి తరగతులను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగర్జున, దొరెపల్లి మల్లయ్య, మండల నాయకులు దుబ్బ పరమేష్,చుక్క రమేష్, తరి రామకృష్ణ, పూర ప్రభాకర్, ఈదయ్య.. తదితరులు పాల్గొన్నారు.

# ధామెరవాయి సమీపంలో రోడ్‌కు మోక్షం ఎప్పుడో,,?

**దామెరవాయి నుంచి కొత్తూరు దాక రోడ్డు కష్టమె**

**గుంతలుపడి రాల్లుతేలి అద్వా న్నంగ మారింది,,**

**ఈరోడ్డుకు ఎల్లపుడు ప్రయణికులు రద్దీ ఉంటుంది,**



**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 14)** మండలంలోని దామెరవాయి నుంచి కొత్తూరు వెల్లె రోడ్డుకు మోక్షం ఎప్పుడో? అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు కాటాపురం, బీరెల్లి రంగాపురం, నర్సాపురం ఖమ్మంజిల్లాలోని కరకగూడెం, పినపాక గ్రామాల నుంచి బందువుల వద్దకు, ఎరువలకోసం, బట్టలకోసం వెల్లుతున్నారు. మంగపేట, ఏరియా నుంచి బోరునర్సాపురం, మల్లూరు, తిమ్మంపేట, కమలాపురం గ్రామాల వాల్లు కాటాపురం, బీరెల్లి గ్రామాలలోని బందువుల ఇండ్లకు వస్తుంటారు రోడ్డుపై ప్రయణుకులతొ రద్దీబాగా ఉంటుంది. రోడ్డుబాగాలేక గుంతలు పడింది. రాళ్లుతేలి భయంకరంగా మారుంది ప్రయణుకులు నడవలేని విదంగా ఉందని అరోపిస్తున్నారు. ఐటిడీ ఏ అధికారులు ప్రస్తుత వేసవిలొ సందర్సించి రోడ్డుపరిస్థితిని పరశీలించి వెల్లారు వర్షాకాలంవచ్చింది ప్రయణికులు అవస్థలు పడుతున్నారు. ఇటు తాడ్వాయి మండలం నుంచి చాలాగ్రామాల ప్రజలు ఉద్యోగూలు, రైతులు మంగపేటకు వెల్లుతుంటారు. ఈరోడ్డును అధికారులు పట్టించుకోని బీటిరోడ్డువేయాలని కోరుతున్నారు. రోడ్డులేక పోవడం తాడ్వాయి నుంచి ఏటూరునాగారం మీదుగ చుట్టుతిరిగి మంగపేట, కమలాపురం, వెల్లవలసి వస్తుందని ప్రయణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.గడసిన 10 ఏండ్లకాలంగా ఈరోడ్డును మరమ్మత్తులు చేయడమె మరచిపోయారు దామెరవాయినుంచి ఇప్పలగడ్డ మీదుగా కొత్తూరు దాక రోడ్డు బాగాలేదు వాహనాలు కూడ నడవలేని విదంగా ఉందంటున్నారు. ..ఈరోడ్డుకోసం మంత్రి చొరవ తీసుకోవాలి,,దామెరవాయి సమీపంలోని కొత్తురు వెల్లెరోడ్డు బాగుచేయించుటకు మంత్రి చొరవతీసుకోవాలని ఈ ఏరియా ప్రజలు కోరుతున్నారు. దామెరవాయి సమీపం నుంచి కొత్తురు దాక 5 కీలొమీటర్లు రోడ్డుబాగాలేదని కాంగ్రేసు పార్టీ రైతుసంఘం మండల ఉపాద్యక్షుడు మోరెబిక్షపతి కోరారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నో ఎఏండుగా ఈరోడ్డును పట్టించుకున్న నాదుడే లేడన్నారు. అందుచేత మంత్రి ప్రత్యేక దృష్టిపెడితె రోడ్డుఖచ్చితంగా బాగవుతదని విశ్వాసం వ్యక్తంచేశాడు.

# మేడారంలో ముమ్మరంగా బడి బాట

**ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యా ప్రగతి**

**చదువుల తల్లికి వందనం బడిబాట కు వెల్దాం**

**హెడ్మాస్టర్,, ,ఉపాద్యాయుల ఆద్వర్యంలో ఇంటింటికి పిలుపు**



**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 14** ఇంటికి వచ్చిన చదువుల తల్లి అందరు మెచ్చిన కల్పవల్లి అని ప్రభుత్వం బడిబాటను ప్రారంబించింది, ఈక్రమంలోనె మండలంలోని మేడారం ఇంగ్రీష్ హైస్కూల్ హెడ్మాస్టర్ ,ఉపాద్యాయులు ఇంటింటా బడిబాటను నిర్వహింస్తున్నారు. ఇంటింటికి పర్యటిస్తు సర్కారుబడిలొ సక్కటి చదువులు ఆట,పాటలతొ విద్యాబోదన సౌష్టిక ఆహారం విద్యావంతులైన ఉపాద్యాయులు చక్కటి మెరుగైన బోదనతొ చక్కటిపలితాలు వస్తున్నాయి. మీపిల్లలను మాపిల్లలను సర్కారుబడీలోనె చదివించి వారిభవిష్యత్తుకు బంగారు బాటవేద్దామని ,తల్లిదండ్లులకు యాజ మాన్యం పిలుపునిస్తుంది. పచ్చనిచెట్లకింద ఆహల్లాదకరమైన వాతావరణంలొ అనందం ఆరోగ్యం గా ఎదుగును ఇంగ్లీష్ మీడియం నిర్వహకుల బాడిబాటకు తల్లిదండ్లుల నుంచి మంచిస్పందన వస్తుంది. మేడారం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లొ మెరుగైన జిల్లాటాప్ లొ పలితాలు సాదిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నామని తెలుపుతున్నారు.విద్యాబోదనతొ పాటు కంప్యూటర్ శిక్షణ కూడనేర్పించబడును అన్నివిదాలుగా జిల్లాలోనే టాప్ టెన్ గా నిలుస్తుంది క్రీడల్లోనూ వాలీబాల్, ఖొ ఖొ ప్రతిభ పరీక్షలొ ఉత్తమ పలితాలను బాలికలు సాదిస్తున్నారు. పదిపలితాల్లో జిల్లాటాప్ లొరాణించగా 100 శాతం రిజల్లుతెచ్చి కలెక్టర్ దివాకర్ టి ఎస్ అభినందించారు. మంత్రిసీతక్క విద్యార్థులను శాలువాలతొ సన్మానించారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి భూత్ స్థాయి నుండి పనిచేయాలి

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు**



**నల్గొండ టౌన్ జూన్ 14, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలో బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ పాటిష్టతకు పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు కోరారు శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ సూచన మేరకు జిల్లాలోని అన్ని మండల కమిటీలు బూత్ కమిటీలు నూతనంగా వేసి పార్టీకి నిరంతరం సేవ చేసే విధంగా ఉండాలని అన్నారు. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని నిస్వార్థంగా పార్టీ కోసం పని చేస్తూ ఉండాలని గుర్తింపు దానంతట అదే వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని నిరంతరం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పనిచేయాలని ప్రజల నుండి మంచి గుర్తింపు పొందాలన్నారు. అనంతరం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసించాలని అన్నారు. పట్టణంలోని భాస్కర్ టాకీస్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎంతకైనా పోరాడుతుంది అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని అటువంటి రాజ్యాంగాన్ని మార్చాలని అనుకోవడం అవివేకం అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అందజేస్తున్న సన్న బియ్యంతో వండిన భోజనాన్ని స్థానిక కాంగ్రెస్ కార్యకర్త వడ్డేపల్లి కాశీరాం నివాసంలో భుజించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అన్నారు. ధనవంతులు పేదలు ఒకే విధమైన అన్నాన్ని తినడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి పరిణామం అన్నారు. సన్న బియ్యానికి రాష్ట్రంలో మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, గాజుల సుకన్య, నిర్మలా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగమణి రెడ్డి, కార్యదర్శి జాను, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, జానకి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరాజ్య లక్ష్మి, సూరెడ్డి సరస్వతి, కార్యదర్శి పోలేపల్లి రుద్రమ్మ, లలిత జ్యోతి, నల్గొండ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, వివిధ మండలాల అధ్యక్షులు స్వరూప రెడ్డి, పందిరి రాధా, ధనావత్ పద్మ, శామల, సువర్ణ వివిధ మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై తక్కువ ఖర్చుతో భూమిని సాగులోకి తేవడం పట్ల రైతు సంతృప్తి

*పెద్దవూర జూన్ 14 ప్రభాత వార్త*

పెద్దవూర మండల కేంద్రం పరిధిలో ఉన్న రైతు బొడ్డు లింగయ్య పొలంలో కంప చెట్లు,చిన్నచిబ్బండరాళ్లు వుండిపోయి వ్యవసాయానికి ఇబ్బందిగా మారింది మేటి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో 50 మంది కూలీలతో రెండు వారాలపాటు ఉపాధి హామీ పనులు నిర్వహించి సాగు చేసుకోవడానికి అనుకూలంగా తన పొలాన్ని మార్చినందుకు రైతు కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఖరీఫ్ సీజన్ కు సేద్యం చేసుకోవడానికి రైతుకు పొలాన్ని అందించడంతో సదరు రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఏటూరునాగారం వార్త

# వాహన దారులు తప్పనిసరిగా హెల్మట్ కలిగి ఉండాలి. ఎస్ఐ రాజ్ కుమార్.

*ఏటూరునాగారం రూరల్,జూన్ 14, ప్రభాత వార్త :*



స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏటూరు నాగారం, చిన్నబోయినపల్లి, రోయ్యూరు, ముల్లకట్ట, రాంనగర్, శివాపురం, శాపల్లి, షశకర్రాజుపల్లి, చాల్పక గ్రామాలలోని ప్రజలకు ఏటూరునాగారం పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక రేపటి నుండి ఆయా గ్రామాల ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మట్ తప్పనిసరిగా ధరించవలెను ట్రిపుల్ రైడ్ ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదు అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్, ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్సు, వాహన లైసెన్స్, తప్పని సరిగా కలిగి ఉండవలెను. 15062025 నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మట్ లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరని ఎస్ఐ రాజ్ కుమార్ తెలియ చేశారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త,** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని, శనివారం నాడు ఎస్ఐ కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, వెయ్యి రూపాయల హెల్మెట్ ఖర్చు కోసం వెనుక అడుగు వెయ్యొద్దని, మీ గమ్యాన్ని సురక్షి తంగా చేరాలంటే హెల్మెట్ కంపల్సరిగా తలకు ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు సురక్షి తంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురకితంగా ప్రయాణించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా తో పాటు వాహనాలు సీజు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు నిరక్ష్యంగా ప్రయాణించకుండా సురక్షితంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉంటారని అన్నారు. ప్రాణం విలువ తెలుసుకొని ప్రయాణించాలని ఎస్ ఐ కమలాకర్ కోరారు.

# హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

**వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానాతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానికంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్ వారి ప్రాణాలను కాపాడుతుందని, ఎంతో మంది యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ప్రమాదాల బారిన పడి మరణించి వారి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగులుస్తున్నారని, మరికొందరు అంగవైకల్యంతో తల్లిదండ్రులకు భారంగా మారారన్నారు. ప్రమాదాలు సంభవించకుండా యువకులను కాపాడటమే లక్ష్యంగా మండలంలో ఆదివారం నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, వెహికల్ ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను నడిపితే జరిమానా విధించనున్నట్లు ఆయన తెలిపారు.

# పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలి

**కేసీఆర్ అంటేనే కాళేశ్వరం అన్నవాళ్లు తప్పుకుంటున్నారు**

**కార్పొరేట్ శక్తుల కోసం తలసరి ఆదాయంపై కేంద్రం తప్పుడు లెక్కలు**

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్**

**ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



*హనుమకొండ బ్యూరో: ప్రభాత వార్త.జూన్ 14:*
కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని అన్నారు. దాని నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దు అని సూచించారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం... కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు నేడు నోరు మూసుకున్నారని, తన మెదడును కరిగించి డిజైన్ చేశానని, కాళేశ్వరం కు అన్నీ నేనే అన్న కేసీఆర్ ఇప్పుడు నాకు సంబంధం లేదంటున్నారని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ బాధ్యత ఇంజనీర్ లదే అని నేడు తప్పించుకుంటున్నారని, ఇది అన్యాయమని అన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరం కు మార్చామని,హరీష్ రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు. 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని మేము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడుపంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని చెప్పారు.

**కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని కుట్ర**

భారతదేశం ఆర్థికంగా జపాన్ ను దాటి నాల్గవ స్థానం ఆక్రమిం చిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలీ దని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు. ప్రతిరోజు రూ.280ల నుండి రూ.320లు సంపాదిస్తే పేదలు ధనవంతులుగా ఎలా మారుతారని ప్రశ్నించారు. నెలకు రూ.8వేలకు కుటుంబాన్ని ఎలా పోషించుకుంటారన్నారు. నెలకు 20వేల రూపాయల ఆదాయం ఉన్నా పేదవారుగానే పరిగణించాలని అన్నారు. బతుకుదెరువు లేకుండా అర్ధాకలితో ప్రజలు జీవనం సాగిస్తున్నారని, ప్రపంచ దేశాలో ఆకలితో అలమటిస్తున్నవారిలో దేశం 101 స్థానంలో నిలిచిందని, ప్రజ లకు విద్య, వైద్యం కల్పించటంలో, కొనుగోలు శక్తిలో 124 స్థానంలో నిలిచినట్లు సూచికలు తెలుపుతున్నాయన్నారు. కేంద్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, వాస్తవాలను మరుగునపడేసేందుకుతప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు.

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్**

ఆపరేషన్కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటున్నదని విమర్శించారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతామన్నా, చర్చలకు సిద్ధం అని ప్రకటించినా హతమార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ ఒక్క నంబాల కేశవరావును చంపితే దేశంలో కోట్లాది మంది స్పందించారని, అదీ కమ్యూనిస్టులకు ఉన్న మానవతావాదానికి నిదర్శనం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సీపీఎం, సీపీఐ ర్యాలీ

*జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :*




కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరిపి అమాయకులను కాపాడాలని సీపీఐ, సీపీఎం నాయకులు నిరసన ర్యాలీతో డిమాండ్చేశారు. సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం జనగామ బస్టాండ్ ఇన్ గేట్ నుంచి వందమీటర్ల వరకు సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు జెండాలు, బ్యానర్లు పట్టుకొని ర్యాలీగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా టీపీటీఎఫ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు వారు ఆస్తులు, డబ్బులు కావాలని పోరాటం చేయడంలేదుకదా అని, ప్రజలకు సామాజిక న్యాయం కావాలని పనిచేస్తున్నారని, కానీ బీజేపీ పార్టీ మాత్రం మార్చి 31వరకు మావోయిస్టు రహిత భారత్గా ప్రకటిస్తామని చెబుతుందన్నారు. మోడీని ప్రపంచంలో ఎవరు గుర్తించడంలేదని, ట్రంప్కూడా మోడీని నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశ ఖనిజ సంపద నలబైశాతం చత్తీస్ఘడ్ రాష్ట్రంలో ఉన్నాయని, కానీ ఆదివాసుల అనుమతులు లేకుండా అక్కడ ఒక్కపుల్లకూడా తీయడానికి అవకాశం లేదని, అడవుల్లో ఆదవాసులు లేకుండా వారికి మద్దతు ఇస్తున్న మావోయిస్టులు లేకుండా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనేక ఈశాన్యరాష్ట్రాలలో చర్చలు జరిగాయని, కానీ బీజేపీ మనువాద, కార్పోరేట్ విధానాలతో ఎలాంటి చర్చలు లేవు అనడం సరైందికాదన్నారు. వెంటనే శాంతిచర్చలు జరిపి ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో సాదిక్ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాదిక్అలీ, ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్, కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు కోడం కుమార్, సీఐటీయు జిల్లాప్రధాన కార్యదర్శి రాపర్తిరాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బానోతు ధర్మభిక్షం, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు ఆదిసాయన్న, పాతూరి సుగుణమ్మ, సీపీఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్ వామపక్షపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఓర్వలేకనే పుట్ట మధు అసత్య ఆరోపణలు..!

**-బేషరతుగా శ్రీధర్బాబు, శ్రీనుబాబులకు క్షమాపణలు చెప్పాలి**

**-కాంగ్రెస్ నాయకులు మంత్రి విజయ-రాజు డిమాండ్**

*కాటారం, జూన్ 14, ప్రభాతవార్త*
ఇటీవల మంథనిలో పుట్ట మధు పెట్టిన ప్రెస్ మీట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు గురించి చేసిన అనుచిత వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి విజయ-రాజు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తలుచుకుంటే శ్రీను బాబుని ఎమ్మెల్యేగా కానీ ఎమ్మెల్సీగా కానీ చేసి మంత్రి పదవి ఇప్పించుకోగలరని, రాజ్యసభకి పంపించుకోగలరన్నారు. అంతటి శక్తి సామర్థం కలిగిన నాయకులు అని అన్నారు. స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు అకాల మరణంతో గత 25సంవత్సరాలుగా మంథని ప్రజలను వారి కుటుంబసభ్యులుగా చూసుకుంటూ అహర్నిశలు శ్రమిస్తూ, విద్యా, వైద్యం, ఉపాధి మరియు అభివృద్ధిలో అను నిత్యం కష్టపడుతున్న నాయకులన్నారు. పదవుల గురించి వెంపర్లాడుతున్నట్టుగా మాట్లాడుతున్నా తీరు సరికాదని హితవు పలికారు. శ్రీనుబాబు కానీ, మంత్రి మల్లయ్య కానీ ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కానీ ఎప్పుడు కూడా పదవుల కోసం ప్రాకులాడలేదన్నారు. మీలాగా పదవుల కోసం వెంపర్లాడుతూ దేశంలో ఉన్న అన్ని పార్టీలు మారే రకం కాదన్నారు. మంత్రి మల్లయ్య పార్టీ కోసం, కార్యకర్తల కోసం, దుద్దిళ్ల కుటుంబం కోసం పడ్డ కష్టానికి గుర్తింపుగా అనేక పదవులు వచ్చాయన్నారు. మంత్రి మల్లయ్య కాటారం మండల ప్రెసిడెంట్గా, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్గా, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పీసీసీ మెంబెర్గా, సర్పంచ్గా, కాటారం మార్కెట్ కమిటీ వ్యవస్థాపక చైర్మన్గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్గా పని చేశారన్నారు. ఇవన్నీ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ స్వర్గీయ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాద రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్బాబు ఆశీస్సులతో వచ్చాయన్నారు. ఇతర పార్టీల నుంచి మంథని నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యేలు దుద్దిళ్ల కుటుంబానికి మా నాన్న అనుబంధాన్ని ఓర్వలేక ఇంటి పైకి కొన్ని వందల మందిని పంపి హతమార్చాలని చూసినా కానీ ఎన్నికల సమయంలో శ్రీపాదరావు ఇంటిపై మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి జరుగుతుంటే, 70ఏండ్ల వయసులో కూడా తన కార్యకర్తల్ని కాపాడుకోవాలని వస్తే కూడా నువ్వు నీ సహచర నీచపు నాయకుడు భౌతిక దాడులు చేసిన బెదర లేదు, భయపడి పార్టీలు మారలేదు, పదవుల కోసం ప్రాకులాడ లేదన్నారు. అతి తక్కువ మార్జిన్తో ఓడిపోయిన సమితి ప్రెసిడెంట్ గాని, జెడ్పీటిసి గాని వారి ఆశీస్సులతోనే వచ్చాయన్నారు. మంత్రి మల్లయ్యకి పదవులు దక్కాలి అని అనుకుంటే రాబోయే ఎన్నికల్లో మేము ఖచ్చితంగా గెలిచే జెడ్పీటిసికి మీ పార్టీ అభ్యర్థిని నిలబెట్టకుండా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేలా మీ ప్రెస్ మీట్కి అర్థం ఉండేలా చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్న, దుద్దిళ్ల కుటుంబం అన్న మంత్రి మల్లయ్యమరియు వారి కుటుంబానికి ఎనలేని అభిమానం అన్నారు. ఎన్ని అవకాశాలు ఇతర పార్టీలనుంచి వచ్చిన,నిరంతరం ప్రజల కోసం, మంథని ప్రాంత అభివృద్ధికోసం పరితపించే దుద్దిళ్ల కుటుంబం మీద ఉన్న ప్రేమ, గౌరవం మరియు నమ్మకంతో వారితో కలసి కడ వరకు ప్రజల పక్షాన నిలబడుతారన్నారు. అలాంటి అభిమానాన్ని మీ కుటిల ఆలోచనతో, శ్రీధర్బాబు మీద మరియు శ్రీను బాబు మీద బురద చల్లాలి, కించపరచాలి అనే దురుద్దేశ్యంతో బానిసలు" అన్న పదాన్ని తీవ్రంగానే ఖండిస్తున్నామన్నారు. శ్రీను బాబుకి టీపీసీసీ జనరల్ సెక్రటరీగా పదవి రావటం, ఇక మీ రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతది అనే ఇంత చేస్తున్నావన్నారు. బేషరతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్బాబుకి, శ్రీనుబాబుకి క్షమాపణలు చెప్పాలని మంత్రి విజయ రాజు డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.



# వడ్లకొండలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*జనగామ రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :*
జనగామ మండలం, వడ్లకొండ గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక భువనగిరి, జనగామ, చేర్యాల, తొర్రూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి వారు రచించిన 101 గ్రంథములను ఇంటింటికి పరిచయం చేస్తూ ప్రచారం నిర్వహించారు. సామాన్యుడికి కూడా సరళమైన భాషలో అర్థంఅయ్యే త్రైత సిద్ధాంత భగవద్గీతను, అనుబంధ గ్రంథాలను చదివి దేవున్ని గురించి తెలుసుకొని తాను వేరు తనువు వేరు అనుజ్ఞప్తిలో బ్రతుకుతూ పాపకర్మల నుండి బయట పడాలని బోధించారు. అలాగే ఇందు చకినాల సుభాషిని, వీరస్వామి ప్రథమ పుత్రుడు డోలారోహణ కార్యక్రమం స్వామివారు రచించిన ఇందూ సాంప్రదాయాల గ్రంథంలో జ్ఞాన సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. డోలారోహణంలో ఊయల ఊగడం కష్ట సుఖములకు గుర్తు అని, పుట్టిన ఏ శిశువు కైనా జీవితంలో కష్ట సుఖములు అనేవి ఉంటాయని అర్థం వివరించారు. భగవద్గీత ప్రచార కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ, చేర్యాల,తొర్రూరు కమిటీ సభ్యులు దేవేంద్ర, పంచాక్షరి, శ్రీనాథ్, రామ్రాజు,రాము, లింగస్వామి భాస్కర్, ఉపేందర్, శ్రీరామ్, వాత్సవ్, సాయిరాజు, అశోక్,రాణి, ధనలక్ష్మి, కవిత, నర్సమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ ఫలితాల్లో శివాని విశ్వరూపం

**టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త







శనివారం ప్రకటించిన నీట్ ఫలితాల్లో వరంగల్ కు చెందిన శివాని జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక ర్యాంకులతో శివాని కాలేజీ ప్రతిష్టను పెంచారు. నీట్ ఫలితాల విడుదల సందర్భంగా హన్మకొండ శివాని కాలేజీ ఆవరణలో కాలేజీ కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చి దిద్దడం అందరికి సాధ్యమే కానీ సాధారణ విద్యార్థులను సైతం మంచిర్యాంకర్లుగా తీర్చిదిద్దడం కేవలం శివానీకే సాధ్యమని స్వామి తెలిపారు. శనివారం ప్రకటించిన నీట్ 2025 ఫలితాల్లో కూడా శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరొకసారి విజయ దుందుభి మోగించారని ఆనందం వ్యక్తం చేశారు. నీట్ ఫలితాల్లో శివాని విద్యార్థులు మాధురి ముఖేష్ 495/720, ఆడెపు మనోజ్ 451/720, ఇటికాల కార్తీక్ 443/720, అరికెల నిస్సి 448/720 మార్కులు సాధించారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన ఫలితాలలో కూడా టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ స్వామి ప్రిన్సిపల్ జి సురేందర్ రెడ్డి వి చంద్రమోహన్ డైరెక్టర్లు తాడగొని రాజు ఎన్ రమేష్ ఏ మురళీధర్ వి సురేష్ ఎస్ సంతోష్ రెడ్డిలు అభినందించారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపక బృందానికి కాలేజీ పై నమ్మకంతో తమ విద్యార్థులను చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కాలేజీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.




## బండి కుమారస్వామిపై పిడి యాక్ట్ నమోదు చేయాలి

**భూ భాధితులకు న్యాయం జరిగేలా చూడాలి**

**ప్రజా సంఘాల నాయకులు సంఘీ ఎలేందర్, జేరుపోతుల విల్సన్**

వరంగల్ క్రైం జూన్ 14 ప్రభాతవార్త



భూకబ్జాలకు పాల్పడి బడుగు బలహీన వర్గానికి చెందిన పోలీపాక కుమారస్వామి ఆత్మహతికి కారణమైన బండి కుమారస్వామిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు సంఘీ ఎలేందర్, జేరుపోతుల విల్సన్ లు డిమాండ్ చేశారు. వరసత్వంగా సంక్రమంచిన స్థలాన్ని బండి కుమారస్వామి మరీ కొందరితో కలిసి ఆక్రమించాడు. ప్రశ్నించిన కుమారస్వామి న్ని బెదిరింపులకు పాల్పడడంతో ఈనెల 9న భయపడి వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారు. 80!! కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎంయందు చికిత్స పొందుతున్న పోలేపాక కుమారస్వామిని దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఏలేందర్ మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర నాయకులు జేరిపోతుల విల్సన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య , బీఎస్పీ జిల్లా నాయకులు ఎడ్ల నాగరాజు శనివారం పరమార్శించారు. అనంతరం ఎంజీఎం సూపర్డెంట్ తో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత ఆరు రోజుల క్రితం పోలేపాక కుమారస్వామి దుండగుల బెదిరింపులకు భయపడి ఆత్మహత్య ప్రయత్నం చేయగా నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఈ సంఘటన జరిగిన నుండి బండి కుమారస్వామి బాధితులు వందల సంఖ్యలలో ప్రజాసంఘాల నాయకులను పోలీసులను కలిసి తమ ఆవేదనలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతరం అవుతున్నారని తెలిపారు. తక్షణమే బండి కుమారస్వామిపై పిడి ఆక్ట్ వారి అనుచరులపై చట్టపురమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో భూ బకాసురుల పని పట్టాలని ప్రజా సంఘాల నాయకులు వరంగల్ సిపి కోరారు. బండి కుమారస్వామి భూ బాధితులు అందరిని ఏకం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

## మంత్రికి మాజీ సర్పంచ్ ల వినతి

నడికూడ, జూన్ 14,ప్రభాతవార్త:



సర్పంచ్ల పెండింగ్ బిల్లుల బిల్లులు చెల్లించి మాజీ సర్పంచులను ఆదుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను నడికూడ మండల మాజీ సర్పంచ్ లు కొందరు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం జాయింట్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఉన్నారు. నడికూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు, ముస్త్యలపల్లి మాజీ సర్పంచ్ బొట్ల సంధ్యా రవి, పులిగిల్ల మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం, రాయపర్తి మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో పోరాటం

**తనయుడుతో తండ్రి తీవ్ర అనారోగ్యం**

**సహాయం కోసం ఎదురుచూపు**

భీమదేవరపల్లి జూన్ 14 ప్రభాతవార్త:



క్యాన్సర్ బారిన పడి పోరాడుతున్న యువకుడు... వివరాల్లోకి వెళ్ళగా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామం కాశ కాలనీకి చెందినషేక్ ఇమామ్ కూలి పని చేస్తూ గత రెండు సంవత్సరాలుగా తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన తండ్రిని తోపాటు తల్లిని కుటుంబాన్ని పోషిస్తూ షేక్ ఇమామ్ గత నాలుగు నెలల నుండి తీవ్రనారోగ్యంతో గురి కావడంతో షేక్ ఇమామ్ తల్లి అప్పుచేసి చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా క్యాన్సర్ బారిన పడినట్టు డాక్టర్ల నిర్ధారించడంతో ఆవేదనకు గురయ్యారు. షేక్ ఇమామ్ తల్లి కుమారుని కాపాడుకోవడం కోసం పది లక్షల అప్పు చేసి మెరుగైన చికిత్స అందించిన ఆరోగ్యం కుదరకపడకపోవడంతో వైద్య పరీక్షలు జరిపించగా 15 రోజుల్లో ఆపరేషన్ చేస్తేనే ప్రాణాలు కాపాడవచ్చు వైద్యులు సూచించారు. భర్త తీవ్ర అనారోగ్యం కుమారుడి ప్రాణాలు కాపాడుకునేందుకుబాధితులు అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.

## మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ఉచిత రక్తదాన శిబిరం

**సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం**

**అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నరసింహారావు**

వరంగల్ కలెక్టరేట్ ట్ జూన్ 14 ప్రభాతవార్త:



ప్రపంచ రక్తదాతల దినోత్స వాన్ని పురస్కరించు కుని మెడికవర్ హాస్పిటల్, వరంగల్ వారు మదర్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో శనివారం ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మెడికవర్ సిబ్బంది సహా పలువురు స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నరసింహా రావు ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రక్తదానం ద్వారా మనం అనేకమంది ప్రాణాలను కాపాడొచ్చు. ఇది మానవతా కర్తవ్యం మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ వైద్యులు డా. షఫీ, డా. సునీల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా. వినోద్, ఏజీఎం హరినాథ్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, శిబిర సమన్వయకర్తగా రంజిత్ కుమార్ గారు పాల్గొన్నారు. రక్తదానంలో పాల్గొన్న దాతలందరికీ మెడికవర్ హాస్పిటల్ తరఫున ప్రత్యేకంగా ఫ్యామిలీ హెల్త్ కార్డ్, పార్టిసిపేషన్ సర్టిఫికేట్, పండ్లు, జ్యూస్ లు ఉచితంగా అందచేశారు.

## రక్తదాతలందరూ ప్రాణదాతలే

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



రక్తదాతలందరూ ప్రాణదాతలని, ఇది సామాజిక బాధ్యత అని వరంగల్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, ఐఎం ఏ, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని అన్నారు. రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్త దానం చేసిన 52 మంది డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ లకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి!!డాక్టర్ సాంబశివరావు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, ట్రెజరర్ డాక్టర్ శిరీష్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, రాజుతదితరులు పాల్గొన్నారు.

## సుబేదారి సి ఐ రంజిత్ కుమార్ ని కలిసిన హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజు

జూన్ 14, ప్రభాతవార్త, సుబేదారి :



సుబేదారి పోలీస్ స్టేషన్ లో సిఐ. శ్రీ రంజిత్ కుమార్ ని హౌసింగ్ బోర్డ్ కాలనీ తరఫున కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . కాలనీ ప్రెసిడెంట్ కొండ నాగరాజు, జనరల్ సెక్రెటరీ గంగుల వినోద, వాణి, సరళ, ట్రెజరీ రవి, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, మరియుకార్యవర్గ సభ్యులు గంగాధర్ తిలక్, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, సుభాష్, మహేష్, రాములు, ప్రదీప్ రాజు, సంపత్, శ్రీకాంత్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# చెరువుకుంటల మట్టిని అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి



బచ్చన్నపేట, జూన్ 14 ప్రభాతవార్త : చెరువుకుంటల మట్టిని అక్రమ తవ్వకాలపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ బచ్చన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చెరువు శిఖం కుంటల భూములలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రభుత్వ రెవెన్యూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఆరోపించారు. సిపిఎం కార్యాలయంలో ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పలు గ్రామాలలో చెరువు మట్టిని రవాణా చేస్తూ ఇటుక బట్టీలు పెడుతూ అలాగే కలపను అక్రమంగా తరలిస్తున్న అలాగే ఈ బట్టీల ద్వారా పొల్యూషన్ ఏర్పడి రోడ్ల పైన వెళ్తున్నటువంటి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు పట్టించుకోవడం శోచనీయమని అన్నారు. ఈ మండలంలో మట్టిని కలపను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు చెరువులో మట్టి తీయడం వలన తొందరగా చెరువులు ఎండిపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నెలాపురం ఎల్లయ్య రామకల్ అశోక్ నాయకులు నడిగట్టి నరసింహులు సుధాకర్ మనోహర్ గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక పద్ధతిన బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

నర్మెట, జూన్ 14 ప్రభాతవార్త :



మాన్సింగ్ తండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులో ఇంగ్లీష్ నర్సింగ్ విద్య బోధించుటకు అర్హత ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ రజిత తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ మీడియం బి.ఎడ్‌లో 60శాతం పైన మార్కులు సాధించిన వారు పీజీ నర్సింగ్ లేదా బీఎస్సీ నర్సింగ్ చేసి 15 అనుభవం కలిగిన వారు సోమవారం ఉదయం 10గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో డెమోకు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు. నెలకు 23వేల వేతనంతో గంటల ప్రాతిపదికన ఈ విద్యా సంవత్సరానికి మాత్రమే కొనసాగుతారని ఆమె అన్నారు. పూర్తి వివరాలకు 9949412546 ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం



జనగామ కల్చరల్, జూన్ 14 ప్రభాతవార్త : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం జనగామ జిల్లా ఆస్పత్రిలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండి.జావీద్, ఆసిఫ్, ములకలపల్లి, వికాస్, అషరఫ్, మిద్దెపాక రాజు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతీఒక్కరు అత్యవసర సమయాలలో రక్తదానంచేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ నిమిత్తం యాక్సిడెంట్ తదితర కారణాలతో వచ్చిన వారికి రక్తం దొరకడం లేదని, వరంగల్, హైదరాబాద్ మహానగరాలకు వెళ్లడం జరుగుతుందన్నారు. దీంతో విలువైనప్రాణాలు గాల్లో పోతున్నాయని, ప్రజలు యువత దూరదృష్టితో ఆలోచించి జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతీ ఆరునెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల వినోద్, జుబేర్, బండ్ల నవీన్, హాస్పటల్ సిబ్బంది టి.రాజేష్, శ్రీరాములు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం.

కోదాడ, జూన్ 14, ప్రభాతవార్త: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదా తలుగా నిలవాలని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు.

## పల్లా త్వరగా కోలుకోవాలని ప్రత్యేకపూజలు



బచ్చన్నపేట, జూన్ 14 ప్రభాతవార్త : ఎర్రవల్లి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కట్కూరు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో విఎస్ఆర్‌నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటిస్వామి మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామికృపతో త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పరితపించే నాయకుడు విద్యా ప్రదాత ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనంజయ్ కుమార్, కోనేటి నరేష్, శ్రీరాముల హరి, యోగిరాం, జిట్ట శ్రీకాంత్, రజినీకాంత్, నరసింహులు, భాను పాల్గొన్నారు.

## రక్తదాన కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి




రఘునాథపల్లి, జూన్ 14 ప్రభాతవార్త : రక్తదాన కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోమల్ల టోల్ ప్లాజా మేనేజర్ వెంకట్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని టోల్ ప్లాజా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది సరైన సమయంలో బ్లడ్ అందుబాటులో లేక ఎంతోమంది మృతి చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదాన శిబిరంలో అన్ని వర్గాల వాళ్ళు యువకులు సమాజ హితం కోసం రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నటరాజ్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ దివ్య, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఒకేసారి నాలుగు వికసించిన బ్రహ్మకమలాలు..

జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో ఒకేసారి నాలుగు బ్రహ్మకవలాలు వికసించాయి. పట్టణం లోని గీతానగర్‌కు చెందిన మాదా రపు రాజు–లక్ష్మీ స్వగృహంలో మూడేళ్లక్రితం వారు కొనుగోలుచేసి నాటిన బ్రహ్మకమలం చెట్టు శనివారం తెల్లవారు జామున 12గంటల సమయంలో ఒకేసారి చెట్టుకు నాలుగు కమలాలు వికసించడంతో వారు ఆనం దంతో పరవశించి పోయారు. సంవత్సరానికి ఒకేసారి వికసించే కమలం కావడంతో చెట్టును జాగ్రత్తగా పెంచుతున్నామని, ప్రతీ సంవత్సరం ఈ మాసంలోనే బ్రహ్మ కమలాలు వికసిస్తుంటాయని రాజు తెలియచేశారు. ఒకేసారి నాలుగు బ్రహ్మకమలాలు వికసించగా వాటిని పట్టణంలోని బాణాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానంతోపాటు పలు దేవాలయాలలో సమర్పించడం జరిగిందని ఆనందం వ్యక్తంచేస్తూ తెలియచేశారు.

## ఆర్యవైశ్య మహాసభ జోన్‌చైర్మన్‌గా వేదకుమార్



జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త : జిల్లా ఆర్యవైశ్య మహాసభ జోన్ చైర్మన్‌గా కూరెల్లి వేదకుమార్‌ను నియమించినట్లు మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో నియామక పత్రం అందజేశారు. ఇటీవల ఏర్పడిన జోన్ చైర్మన్ పదవి కాళీ అయిన సందర్భంగా రఘునాథ్ పల్లి మండల కేంద్రంకు చెందిన కూరెల్లి వేద కుమార్ ను మహాసభలోకి ఆహ్వానిస్తూ శాలువాతో సత్కరించి జోన్ చైర్మన్గా నియామక పత్రము అందచేశారు. కూరెల్ల వేద కుమార్ స్పందిస్తూ అప్పుజెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని విషయాలలో అవగాహన పెంచుకొని వైశ్య మహాసభ పేరు ప్రతిష్టలు పెంపొందే విధంగా ప్రయత్నిస్తానని, నా శాయశక్తుల శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి, బృందానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు కోశాధికారి బేజుగం బిక్షపతిరీజన్ చైర్మన్ పడకంటి రవీందర్ పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

నర్మెట, జూన్ 14 ప్రభాతవార్త :



ఉన్నత పాఠశాల ఆవరణలో తాజా మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి బృందం 300మందికి ఆర్తో కార్డియాలజీ, న్యూరో ఎలర్జీలకు సంబంధించిన పరీక్షల నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. శాస్త్ర చికిత్సలు అవసరమైన పరువురిని సోమవారం ఆస్పత్రి వాహనాలలో హైదరాబాదుకు తరలించి చికిత్సలు నిర్వహించనున్నట్లు డాక్టర్ల బృందం తెలిపింది. కార్యక్రమంలో డాక్టర్లు నితిన్, రాజ్, అనుసరుద్దీన్, సుబంగి, అమన్ సాయి, సుప్రియ, సౌవిక్, ఓబుల్ రెడ్డి, స్థానిక నాయకులు పగడాల నరసయ్యరెడ్డి, బోయిన రాజు, గుడి కందుల నరహరి, యాట క్రాంతికుమార్, అంజయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కి అడుగులు వేస్తున్న దేశం

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

*నర్సంపేట, జూన్ 14, (ప్రభాతవార్త)*

వికసిత్ భారత్ వైపు దేశం ముందడుగు వేస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం 11 ఏళ్ల మోదీ పాలన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడి చేసిని అభివృద్ధి పథకాలు, సాధించిన ఆర్థిక ప్రగతి పాలనను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ గ్రామాన మోది ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, సబ్కాసాథ్, సబ్కా వికాస్, సబ్కా



విశ్వాస్, సబ్కా ప్రయాష్ అనే సూత్రాలతో నడుస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు ప్రజలకు సంబంధించిన అందరిని కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. మా సమిష్టి విజయానికి మేం గర్విస్తున్నామని, అదే సమయంలో వికస్ భారత్‌ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, వికాస్‌వాద్‌ను ప్రధాన స్రవంతిలోకి మోది తీసుకువచ్చారని, ఇదిరాజకీయ చర్చ, 2014లో భారత్ ప్రధానిగా నరేంద్రమోడి ప్రదవీ బాధ్యతలు తీస్వకరించినప్పటి నుండి దేశం తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్డీఏ హయాంలో దేశంలోని 81 కోట్ల మందికి పైగా ప్రజలు ఉచితంగా ఆహార ధాన్యాలు, (రేషన్‌బియ్యం) పొందుతున్నారు. 15 కోట్ల ఇళ్లకు పైగా నల్లా నీటి కనెక్షన్లు వచ్చాయి. అర్హులైన నిరుపేదల కోసం 4 కోట్ల ఇళ్ల నిర్మించాం. దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించాం, 68లక్షల వీధి వ్యాపారులకు రుణాలు ఇచ్చాం. స్టార్టప్స్, చిన్న వ్యవస్థాపక సంస్థలకు ఏకంగా 52.5 కోట్ల రుణాలు ఇవ్వడంతో పాటు కరోనా సమయంలో 20 కోట్ల మంది మహిళలకు పలు పథకాల ద్వారా నగదు సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పదాధికారులు, నర్సంపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చా అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ ఒప్పంద ఉద్యోగికి తీవ్ర గాయాలు

*నల్లబెల్లి, జూన్ 14, (ప్రభాతవార్త)*



సబ్ స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్ తగిలి గాయాల పాలైన సంఘటన మండలంలోని పంతులుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని పంతులుపల్లి గ్రామానికి చెందిన నీలం శ్రీనివాస్ అనే విద్యుత్ ఒప్పంద ఉద్యోగి విద్యుత్ కార్మికుడిగా సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మేడపల్లి విద్యుత్ ఉపకేంద్రం నుంచి లైన్ క్లియర్ కోసం అనుమతి తీసుకొని శివారు లైన్ తండాలో ట్రాన్స్ ఫార్మర్ వద్ద మరమ్మత్తులు చేస్తున్నారు. ఈ క్రమంలో సబ్ స్టేషన్ ఆపరేటర్ బాసు అనే వ్యక్తి విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించి విద్యుత్ ఆన్‌చేయడంతో శ్రీనివాస్ విద్యుద్ఘాతానికి గురై క్రిందపడిపోవడంతో గాయాలైన పాలైన శ్రీనివాస్‌ను స్థానికులు 108 ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి హన్మకొండ ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఇలా నిర్లక్ష్యంగా విధుల్లో వ్యవహరించిన వ్యక్తిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత శ్రీనివాస్‌కు మెరుగైన వైద్యం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు వెంటనే రైతు బరోసా డబ్బులు ఇవ్వాలి

*నర్సంపేట, జూన్ 14, (ప్రభాతవార్త)*



గత సీజయన్‌లో రైతు భరోసా ఇవ్వని రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎండాకాలం సీజన్‌లో రైతులకు రైతు భరోసా కేవలం 3 ఎకరాలకు లోపు ఉన్న రైతులకే కొందరికి మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పుడు వానాకాలం సీజన్ మొదలు అవుతుందని గతంలో రైతు భరోసా ఇవ్వని రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతు బందును సమయానికి రైతు ఖాతాలో వేసి రైతులను ఆదుకున్నారని నేటి ముఖ్యమంత్రి ఒక సీజన్ రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశాడని అదేవిధంగా గత సీజన్‌లో కొంత మంది రైతుకు వేసి చాలా మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా బాకి ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మోతె జైపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, కోమల్ల గోపాల్‌రెడ్డి, బండారి రమేషన, మోటూరి రవి, కొడారి రవి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, కడారి కుమారస్వామి, కందుల రాజిరెడ్డి, లకిడే రాజేశ్వరరావు, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వళ్లల కర్ణాకర్, చిన్నపెల్లి నరసింహం, అల్లి రవి, పత్రి కుమారస్వామి, మంచిక దేవేందర్, మర్ద నవీన్, శ్రీకాంత్, చిప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

*నర్సంపేట, జూన్ 14, (ప్రభాతవార్త)*




ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏఎస్‌ఆర్‌సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 27వ సారి రక్తదానం చేశారు. వారిని హాస్పిటల్ ఆర్‌యంవో డా.గణేష్ అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తనిల్వలు తగ్గిపోతున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్త నిల్వలు పెంచి ప్రాణదాతలు కావాలన్నారు. 18 నుండి 60 సంవత్సరాలలోపు ఉన్న వారు ఎవరైనా రక్తదానం చేయవచ్చునని, రక్తదానం చేసిని కొద్ది రోజుల్లోనే మళ్లీ రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నిషియన్‌లు శ్రీనివాస్, రాజేశ్వరిబాయి, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎంపికి పోటీలను విజయవంతం చేయాలి

**-మండల విద్యాధికారి అనురాధ**

*నల్లబెల్లి, జూన్ 14, (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్రంలోని హాకింపేట కరీంనగర్ అదిలాబాద్‌లో ఉన్నటువంటి క్రీడా పాఠశాలల్లో 2025- 26వ విద్యా సంవత్సరం కోసం నాల్గొ తరగతి ప్రవేశాల కొరకు స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపిక పోటీలను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్స్ మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 18న మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణంలోని క్రీడా మైదానంలో ఉదయం 9గంటలకు స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశానికి సంబంధించిన మండల స్థాయిలో 9 అంశాలలో శారీరక సామర్థ్యానికి సంబంధించిన ఎంపిక పోటీలు బాలబాలికలకు నిర్వహించబడుతాయన్నారు. ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన బాలబాలికలు 1-09-2016 నుండి 31-08-2017 మధ్య జన్మించిన వారై ఉండాలని అదేవిధంగా నాల్గొ తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు ఈ నెల 15 (నేడు) సాయంత్రంలోగా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని అన్ని ధృవీకరణ పత్రాలతో ఈ పోటీల్లో పాల్గొనాలని ఆమె కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, జూన్ 14, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్య క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వారికి ఇందిరమ్మ లబ్ధిదారు పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహం అందించడం జరుగుతుందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, అంజనేయ దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మదర్ థెరిస్సా మహిళా మండలి కమిటి

*నల్లబెల్లి, జూన్ 14, (ప్రభాతవార్త)*



నల్లబెల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన మదర్ థెరిస్సా మహిళా మండలి కమిటి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏడకుల సంపత్‌రెడ్డి, జిల్లా మునేందర్, జంగిలి మోహన్, అజ్మీర తిరుపతి, బత్తిని మహేషన బైకాని కోటి, వైనాల పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

*చెన్నారావుపేట, జూన్ 14, (ప్రభాతవార్త)*

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో సరళ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్‌లోని విద్యా పాఠశాలల్లో నాల్గొ తరగతి ప్రవేశానికి అవకాశం ఉందన్నారు. ముందుగా విద్యార్థులు ఈ నెల 15 సాయంత్రం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2016 సెప్టెంబర్, 2017 జూలై మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులన్నారు. కాగా కాగా ఎంపిక కోసం ఈ నెల 18న జిల్లి పాఠశాలలో మండల స్థాయి ఎంపిక ఉన్నందున ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

# సన్న బియ్యం అమ్ముకుంటున్న రేషన్ డీలర్లు..?

**రంగయ్య పల్లెలో రెండు షాపులను సీజ్ చేసిన తహసిల్దార్**

**షాపులో ఉన్న దానికంటే ఎక్కువ బియ్యం ఉండడంతో అవాక్కైనా రెవెన్యూ అధికారులు**

**30 క్వింటాళ్ల బియ్యం మాయం చేసేందుకు సిద్ధమైన డీలర్లు**

**సోమవారం రోజు అధికారికంగా సీజ్ చేస్తామంటున్న ఎమ్మార్వో**

**రేషన్ డీలర్లను తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం అంటున్న గ్రామస్తులు**

*రేగొండ జూన్ 15 ప్రభాతవార్త :*



పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న అధికారులు. సన్న బియ్యం పంపిణీ చేయకుండా పేద ప్రజలకు చుక్కలు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలంటున్న పేద ప్రజలు. పేద ప్రజల బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైన రేషన్ డీలర్లను గుర్తించిన అధికారులు ఆ షాపులను చూసి చేసిన సంఘటన మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉన్నాయి. గత నాలుగు నెలల నుండి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. ఈనెల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. అదేవిధంగా ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని మూడు నెలల రేషన్ను అందిస్తుంది. కాగా కొంతమంది డీలర్లు గతంలో లాగా అలవాటు పడి సన్నబియ్యాన్ని కూడా అమ్ముకునేందుకు సిద్ధమయ్యారు. లబ్ధిదారులకు ఎక్కువ ధర చెల్లిస్తామని నమ్మబలికి వేలిముద్రలు వేయించుకొని బియ్యం పంపిణీ చేసినట్లు రికార్డులో రాసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. రంగయ్యపల్లి గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉండగా 46, నాలుగు నెంబర్ రేషన్ షాపుల్లో డీలర్లు లబ్ధిదారులకు బియ్యం ఇచ్చినట్లు రికార్డులో చూపుస్తూ బియ్యాన్ని పంపిణీ చేయకుండా ఉండడంతో అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ప్రజలకు బియ్యాన్ని పంపించకుండా డబ్బులు ముట్ట చెప్పి బియ్యాన్ని మాయం చేసేందుకు రేషన్ డీలర్లు సిద్ధమైనట్లు అధికారులకు తెలిసింది. దీంతో అప్రమత్తమైన అధికారులు శుక్రవారం శనివారం రేషన్ షాపులను తనిఖీ చేశారు. దీంతో రేషన్ షాపుల్లో ఉన్నదానికంటే ఎక్కువ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు రెండు షాపుల్లో 30 కింటల బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైనట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. రెండు షాపుల్లో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకుని ఆత్మకు తాళం వేసినట్లు తెలిసింది. ఈ విషయమై తాసిల్దార్ శ్వేత రావును ప్రభాతవార్త సంప్రదించగా రెండు షాపులకు తాళం వేసింది నిజమేనని తెలిపారు. సోమవారం రోజున అధికారికంగా సీజ్ చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా రేషన్ డీలర్లు చాలా ఇబ్బందుల గురి చేస్తున్నారని, బియ్యాన్ని సరిగా పంపిణీ చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సన్న బియ్యాన్ని కూడా తమకు అమ్మలని, లేకపోతే రేషన్ మీకు ఇవ్వమంటూ బెదిరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో లాగా రేషన్ డీలర్లు బియ్యాన్ని నల్ల బజారుకు అమ్మడానికి అలవాటు పడి ప్రజలకు చుక్కలు చూపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రెండు రేషన్ షాపుల డీలర్ల పై సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

**డీలర్లను కాపాడేందుకు రెవెన్యూ అధికారుల ప్రయత్నాలు**

బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైన రేషన్ డీలర్లను కాపాడేందుకు కొంతమంది రెవెన్యూ అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది. మండలంలోని రేషన్ డీలర్ల పై ఒకరిద్దరు రెవెన్యూ అధికారులు ప్రేమ అలకబోస్తున్నట్లు తెలిసింది. నెల నెల రేషన్ ఎంత వస్తుంది, ఎంత పంపిణీ చేయాలి రికార్డులు చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నట్లు ఆరోపణలు వెలివేస్తున్నాయి. రేషన్ బియ్యం పంపిణీ చేసే సమయంలో ఆ వాహనంలో రావాల్సిన రెవెన్యూ అధికారులు షాప్ కు రాకుండానే మైంటైన్ చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ రేషన్ డీలర్లను కాపాడేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయంపై సీరియస్ గా గ్రామస్తులు కలెక్షన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్తున్నారు.

## జయశంకర్ వార్త

### చేతివాటం ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు

*టేకుమట్ల జూన్ 14 ప్రభాతవార్త*



చేతి వాటం ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని. బహుజన సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్, బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకులను అందాల మెక్కిస్తూ వారు చెప్పిన వారికే ఇండ్లు మంజూరు చేస్తూ గ్రామాలలో లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ. వారి నుండి చేతివాటం తీసుకుంటూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగాన్ని తప్పుతోవా పట్టిస్తూ నిజమైన నిరుపేదలను ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించకుండా. గ్రామాలలో లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్14,ప్రభాతవార్త:*




మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు శనివారం ప్రారంభమైయ్యాయి. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.జితెందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పింగిలి శ్రీనివాస్‌రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన మహబూబాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడను ప్రొత్సహించి ఇక్కడ క్రీడాకారులను వెలికితీయాలని ఇక్కడ ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీల్లో 75జట్టు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య, ఉమ్మడి జిల్లా అసోసియేషన్ కోశాధికారి నాగ కిషన్, జిల్లా కార్యదర్శి కొమ్ము రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు వద్దిరాజు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ సాంబమూర్తి, కోశాధికారి కొప్పుల శంకర్, శ్యామ్, కిషోర్, శ్యాంప్రసాద్, ప్రవీణ్, కోచ్ కుంజ సతీష్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్‌కు అంతరాయం

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలోని అయ్యగారి పల్లి సబ్‌స్టేషన్‌లో మరామత్తుల కారణంగా కురవి, తిరుమలాపురం, అయ్యగారిపల్లి, చింతపల్లి, మాధవాపురం, నల్లెల, మొద్దుగులగూడెం గ్రామాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*చిన్నగూడూరు,జూన్14,ప్రభాతవార్త:*



గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా 3వ మహాసభలు జూన్ 22 జరుగనున్నం దున మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో బొల్లు వెంకన్న, జక్కుల ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో సొసైటి ఎన్నికలు జరుగాల్సిన సమయం మించి పోయిందని ఇప్పటికీ కూడా ప్రభుత్వం సొసైటి ఎన్నికలు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పశుసంవర్ధకశాఖకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లోని గొర్రెలు, మేకలకు నట్టల మందులు, ప్రభుత్వ మందులు ఏవి కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండడం లేదని దీంతో పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న జిల్లాకేంద్రంలోని కంకరబోడ్ ఎస్ఎస్‌వి ఫంక్షన్ హాల్లో నిర్వహించే మహాసభలకు గొల్లకుర్మలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తారి సోమన్న, శ్రీనివాస్, ఎల్లమంద, వెంకన్న, కొమురయ్య, బిక్షపతి, రమేష్, వీరన్న, ఐలయ్య, ఉమేష్, శ్రీను, నాగయ్య, యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**–జిఎంపిఎస్ మండల కమిటీ ఎన్నిక:**

సంఘం మండల అధ్యక్షునిగా సూరబోయిన బిక్షపతి, మండల కార్యదర్శిగా కొమ్ము రమేష్, ఉపాధ్యక్షులు నూకల ఐలయ్య, బొమ్మ లింగమూర్తి, బొల్లు వీరన్న, సహాయ కార్యదర్శులుగా లొడంగి శ్రీను, ఉడుత ఉపేందర్, కొంపల్లి నాగరాజు, కోశాధికారిగా బొల్లు లింగరాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా పచ్చిపాల ఉమేష్, గౌరవ అధ్యక్షులుగా ఆవుల బిక్షపతి, గౌరవ సలహాదారుగా కొమ్ము మల్లయ్య, నూకల గంగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

*గార్ల, జూన్14 ప్రభాతవార్త:*

ఇటివల మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కల్లెపల్లి మైసయ్య కుటుంబానికి రెడ్‌స్టార్ సంస్థ, డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఆర్థిక సహాయంగా క్వింటా బియ్యంను అందజేశారు. రెడ్‌స్టార్ యూత్‌సంస్థ సభ్యులు, డివైఎఫ్ఐ నాయకులు మృతుడి కుటుంబాన్ని సందర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఇంటికి పెద్దదిక్కు కాస్త లేకపోవడం బాధాకరమైన విషయమని, పిల్లలకు బంగారు భవిష్యత్ అందించడానికి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో రెడ్‌స్టార్ సంస్థ కన్వినర్ చింత కొండల్‌రావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, మండల కమిటి సభ్యులు చింతమౌనిక, గ్రామశాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, సభ్యులు మందుల వెంకి, వీరభద్రం, నరేష్, చందు, సర్వేష్, కృష్ణవేణి, క్రాంతి, కుటుంబసభ్యులు నాగమణి, వీరన్న, ఉషా, తదితరులున్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే**

**రామచంద్రునాయక్**

మరిపెడ,జూన్14,(ప్రభాతవార్త):

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద, బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్యతండాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సొంతిల్లు కళ సాకారం చేయడంతో పాటు హక్కు కల్పించడమే ప్రభుత్వ



లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ పథకం పారదర్శకంగా కొనసాగుతుందని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా త్వరలో అర్హత కలిగిన రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేస్తామన్నారు. మాజీ సిఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తున్నామన్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపిస్తాయన్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లాపార్టీ నాయకులు యుగంధర్‌రెడ్డి, ఎస్.కె తాజుద్దీన్, ఐలమల్లు, రవినాయక్, బట్టునాయక్, బిక్కునాయక్, అఫ్జల్, రాంలాల్, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**-ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్**

బయ్యారం,జూన్14,(ప్రభాతవార్త):



ఆదివాసీ, మావోయిస్టులను అకారణంగా ఆపరేషన్ కగార్ పేరుతో హతమారుస్తున్నారని వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని పిఒడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అటవీ సంరక్షణ నియమాలు 2022పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనిజ సంపదను కార్పోరేట్ సంస్థలకు, బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టడం కోసమే ఆదివాసీలను, మావోయిస్టులను హతమారుస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పేర్కొన్న హక్కులను అమలుచేయకుండా ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వానికి చర్చలకు మేము సిద్ధమని లేఖలు పంపించినా లెక్కచేయకుండా యదేచ్ఛగా నిర్బంధకాండను ఉపయోగిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధ కాండను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరుపాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతలక్ష్మి, సమ్మక్క, లక్ష్మి, అనసూర్య, విజయ, గౌతమి, లక్ష్మి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేట వెంకటేశ్వర స్వామికి మొక్కుల చెల్లింపు

మహబూబాబాద్ టౌన్,జూన్14,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామంలో ప్రజలు వనభోజనాలు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రసిద్ధి చెందిన వేట వెంకటేశ్వరస్వామికి మొక్కులు చెల్లించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు గుట్టపై వెలిశారన్నారు. ప్రతియేటా మృగశిర కార్తె మొదటి, రెండో శనివారం గ్రామస్తులంతా కలిసి వనభోజన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. భక్తుల కొంగబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా ప్రజలు కొలుస్తారన్నారు. కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలంతా దర్శించుకుంటారని, గుట్టపై సహజసిద్ధంగా వెలసిన కోనేరు ఎంతటి కరువుకాటకాలు వచ్చినా నీరు నిలిచి ఉంటుందని ఇదంతా స్వామివారి మహిమ అని అన్నారు. గ్రామప్రజలే కాకుండా చుట్టుప్రక్కల జిల్లాల భక్తులు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార ఇందు భారతి, మహ్మద్ సుబాని, గొర్రె చిట్టిబాబు, ఉదయ్‌ధీర్, సాగర్, లక్ష్మణ్, రాములునాయక్, ఉపేందర్, నారాయణసింగ్, బాలరాజు, శ్రీనివాస్, వెంకన్న, సురేష్, లాలయ్య, సత్యం, శోభన్‌బాబు, సాయికిరణ్, మోహనచారి, బుచ్చయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,జూన్14,(ప్రభాతవార్త):

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగన్వాడిల హక్కులను హరించి వేస్తుందని హక్కుల పరిరక్షణకై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం ఏసుమల్ల సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ధరలు తగ్గించాలని చేపట్టిన సమ్మెలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహబిందు, నాయకులు మల్లికాంబ, స్వరూప, శైలజ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.




# గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ బ్యూరో, (ప్రభాతవార్త):



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో అనంతారం-మొగిలిచెర్ల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చిత్తూరు నుండి మహబూబాబాద్‌కు తరలిస్తున్న 180బస్తాల నల్లబెల్లం, 20బస్తాల పటిక, 60లీటర్ల సారాయి, రెండు మొబైల్‌ఫోన్‌లు, భారత్ బెంజ్ వ్యాన్‌ను సీజ్ చేసి సారాయి తయారికి సిద్ధంగా ఉన్న 1000లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారాయి తయారికి పాల్పడిన ముగ్గురు నిందితులు రేకుల తండాకు చెందిన గుగులోతు అశోక్, మొగిలిచెర్లకు చెందిన నీలం వీరన్న, కోదాడకు చెందిన సంగు నరేష్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుచగా వారికి 14రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ సుమారు 20లక్షలు ఉంటుందని తెలిపారు. సకాలంలో స్పందించి నిందితులను అదుపులోకి తీసుకోవడంలో కృషిచేసినందున వరంగల్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్, స్టేషన్ సిబ్బందిని అభినందించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు శేఖర్, పాలెంరాజ్, శ్రీనివాస్, రవి, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, రాజులు పాల్గొన్నారు.

# సకాలంలో వ్యాదినిరోధక టీకాలు వేయించాలి

మహబూబాబాద్ టౌన్,జూన్14,(ప్రభాతవార్త):



ప్రజలకు సకాలంలో వ్యాది నిరోధక టీకాలు వేయించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని కంకరబోడ్, ఇందిరా నగర్ కాలనీలోని సెంటర్లను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టిమోపాస్, బ్లీచింగ్ పౌడర్‌ను వేయించాలన్నారు. ఈ సీజన్‌లో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాదులను అరికట్టాలని, ఇంటింటా సర్వే నిర్వహించాలని, దోమ తెరలను వాడాలని తెలిపారు. ఈగలు అభివృద్ధి చెందకుండా పౌడర్స్ చల్లించాలని, ముందస్తు చర్యలు తీసుకుంటే సీజనల్ వ్యాదులు అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దీనదయావతి అశ్విని, అంగన్వాడీ టీచర్ వసంత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఐ మండల కార్యదర్శిగా సారక శ్రీనివాస్ ఏకగ్రీవం

బయ్యారం,జూన్14,(ప్రభాతవార్త):



బయ్యారం మండల సీపీఐ మండల కార్యదర్శిగా సారక శ్రీనివాస్ మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం మండలంలోని సంతులాల్‌పోడ్ తండాలో జరిగిన మండల సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో మూడవ సారి అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషిచేస్తానన్నారు.

# డిప్యూటి స్పీకర్‌ను కలిసిన పశువైద్యాధికారి కృష్ణకుమార్

మరిపెడ,జూన్14,(ప్రభాతవార్త):



డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ డిప్యూటి స్పీకర్ పదవీ స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మరిపెడకు వచ్చిన సందర్భంగా మండలంలోని ఎడ్జెర్ల పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణకుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేవిధంగా చూడాలన్నారు. అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవ చేయాలని అప్పుడే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. వారి వెంట ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

తొర్రూరు జూన్ 14 ప్రభాతవార్త



మండలంలోని వెలికట్ట గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన బందు (గుండాల) లచ్చమ్మ మృతి చెందడంతో వెలికట్ట గ్రామానికి చెందిన యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు బందు ఎల్లయ్య, బందు యాకయ్య, వెంకటేష్, పూలమ్మ, రాజేశ్వరి, స్థానికులు బందు బాబు, సోమయ్య, యాకయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి

**- టీఎస్‌యుటీఎఫ్**

**రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయ సమస్యలపట్ల అనుసరిస్తున్న ఉదాసీనత ఇప్పటికైనా విడనాడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశానికి సంఘ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం అవుతున్నప్పటికీ విద్యారంగంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, పాఠశాల విద్యారంగ సమస్యలు పేరుకొని పోతున్నాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో అనేక స్థాయిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వందలాది ఎంఈఓల పోస్టులు, రెండు వందలకు పైగా ఉప విద్యాధికారి పోస్టులు, డైట్ కళాశాల అధ్యాపకుల పోస్టులు, బీఎడ్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించి ప్రభుత్వ పాఠశాలలపట్ల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలని, రెండున్నర ఏండ్ల నుండి వేతన సవరణ జాడే లేదని విమర్శించారు. ఊరుబడి నోరు నొక్కుతూ కార్యకర్తల కాంట్రాక్టులకోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు, పబ్లిక్ స్కూళ్ళు తెరుస్తామని చెప్పడం శోచనీయం అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధికోసం ప్రభుత్వం అధిక నిధులు వెచ్చించాలని కోరారు. గురుకుల కళాశాలల్లో ప్రతి విద్యార్థి మీద లక్షరూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మాత్రం అరకొర నిధులు ఇస్తూ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని, పాఠశాలలను, విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనమీద ఉందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఉచిత విద్యుత్ సౌకర్యం, సర్వీస్ పర్సన్ నియామకం హర్షణీయం అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయన్నారు. ఇప్పటికీ చాలా పాఠశాలల్లో టాయిలెట్ల వసతి, మంచినీటి సరఫరా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎఫ్‌డబ్ల్యుఎఫ్ డైరెక్టర్ ఆకుల శ్రీనివాస్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా నీజూనీ కన్వీనర్ గూడెల్లి కృష్ణ, జిల్లా కార్యదర్శులు మెంతుల శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, తాల్లపెల్లి నీలకంఠం, కటకం సుధీర్‌రెడ్డి, దేవీసింగ్ వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

గార్ల, జూన్14 ప్రభాతవార్త:



బంజార సేవాసమితిని ఏర్పాటు చేసి తద్వారా అనాథపిల్లలకు విద్యనందించడం, సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని బంజార సేవాసమితి ఉన్నతపాఠశాలలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక సహాయంతో నూతనంగా నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని బంజార సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ జోగిరాంనాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బంజార సేవాసమితిని స్థాపించి తద్వారా గార్ల, డోర్నకల్, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి మండలాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సేవా దృక్పథనాకి నిదర్శమన్నారు. భవిష్యత్‌లో సమాజంలో మరిన్నీ సేవాకార్యక్రమాలు చేపట్టి నిరుపేద ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని సూచించారు. అనంతరం బంజార సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ జోగిరాంనాయక్ మాట్లాడుతు అనాథ, నిరుపేద గిరిజన పిల్లలకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తు ఇతరులకు 50శాతం రాయితీనిస్తు వసతితో పాటు విద్యను అందించడం జరుగుతందన్నారు. అదనపు గదుల నిర్మాణానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్థికంగా సహకరించి మీవంతుగా సేవనందించినందులకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత బంజార సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తు అథిదులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సింగరేణి కాలరిస్ కంపెనీ లిమిటెడ్ డిప్యూటి జనరల్ మేనేజర్ రవికుమార్, నూతన డిప్యూటి జనరల్ మేనేజర్ అజ్మీర తుకారాం, ఎస్‌సిసిఎల్ సూపరిండెంట్ ఇంజనీరు వెంకటేష్, కాంట్రాక్టర్ లింగసాయి, బంజార సేవాసమితి ప్రతినిధులు, మేనేజర్ సేనా, అకాడమిక్ డైరక్టర్ కిరణ్ సత్యమూర్తి, అశోక్, సమత, భవ్య, యాస్మిన్, మంజుల, తదితరులున్నారు.

## లోక్ అదాలత్‌లో రాజీపడితే ఇద్దరు గెలుస్తారు

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



కోర్టు కేసును చివరిదాకా నడిపించుకుంటే ఒక్కరు మాత్రమే గెలుస్తారని అదే లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకుంటే ఇద్దరు గెలుస్తారని మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో వారు మాట్లాడుతూ కేసులో ఇరుపక్షాలు ఆమోదయోగ్యమైన తీర్పును ఆశించవచ్చని తద్వారా మానసిక, శారీరక ప్రశాంతమైన జీవనాన్ని పొందవచ్చని తెలిపారు. లోక్‌అదాలత్ ద్వారా ఖర్చు, కాలయాపన లేకుండా, అప్పీలు లేని అంతిమతీర్పును పొందవచ్చని కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కోర్టులో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో మొత్తం 2437కోర్టు కేసులు, 5465పోలీస్ చలాన్ కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. వీటిలో 15మోటార్ వాహన ప్రమాధ కేసులో 59లక్షల 85వేలు బాధితులకు నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా ఆదేశించిడం జరిగిందని అన్నారు. 497క్రిమినల్ కేసుల్లో నేరాన్ని అంగీకరించిన వారికి 32లక్షల 88వేల 400 జరిమానా విదించడం జరిగిందన్నారు. 17సైబర్ నేరాల కేసులు పరిష్కారం కాగా వాటిలో 2,62,160 రూపాయలు బాధితులకు తిరిగి ఇచ్చే విధంగా ఆదేశించినట్లు తెలిపారు. 53 టెలిఫోన్, సైబర్, బ్యాంకు సంబందిత కేసులు పరిష్కారం కాగా వాటిలో కక్షిదారులు 13వేల 170 రూపాయలు చెల్లించి రాజీ చేసుకున్నారన్నారు. 7సివిల్ కేసులు, 4చెక్ బౌన్స్ కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, డిఎస్పి తిరుపతిరావు, జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది నగేష్‌కుమార్, న్యాయవాదులు, వివిధ సర్కిళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## డిప్యూటీ స్పీకర్ ను కలసిన గిరిజన నాయకులు

తొర్రూరు జూన్ 14 ప్రభాతవార్త:



డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచందర్ నాయక్ ను గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. శనివారం సూర్యాపేటలోని ఆయన నివాసంలో తొర్రూరు మండల వెలికట్ట శివారు టీక్యా తండాకు చెందిన జాటోత్ బ్రదర్స్, గిరిజన నాయకులు జాటోత్ స్వామి నాయక్, జాటోత్ సాయి కృష్ణ లు కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ పరిధిలోని పెద్దవంగర మండలం బొమ్మకల్ శివారు రెడ్డి కుంట తండా గ్రామ పరిధిలోని (సర్పంచ్ తండా) కు చెందిన డాక్టర్ రామచందర్ నాయక్ వైద్యునిగా ప్రజలకు సేవలు అందించి తదనంతరం రాజకీయ ప్రవేశం చేసి ప్రజాసేవ చేస్తున్నాడని వారు కొనియాడారు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తూ ప్రజాభిమానం చూరగొంటున్న రామచందర్ నాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి దక్కడం హర్షనీయమని తెలిపారు. ఈ పదవి గిరిజనుల గౌరవాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షి ంచారు. త్వరలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు జూన్ 14 ప్రభాతవార్త:

పాలకుర్తి నియోజకవర్గం లోని బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దడిగల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన శీలం మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తొర్రూరు పట్టణంలో సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, తూనం శ్రవణ్ కుమార్, పెద్ది ప్రవీణ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్, గ్రామ నాయకులు గుండాల వినయ్, దడిగల మురళి ,మద్దెల సురేష్, కొయ్యేటి ప్రవీణ్, జెట్టి యాకెందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

కేసముద్రం, జూన్ 14, ప్రభాతవార్త

ప్రతి పేద కుటుంబానికి స్వంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నదని కేసముద్రం వ్యవసాయమార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కల్వల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన 34 మంది లబ్దిదారులకు శనివారం మంజూరు పత్రాలను ఆయన అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్లగౌడ్, గంట బాలకృష్ణరెడ్డి, పొడేటి



దినేష్, సిహెచ్ చిన్న వెంకన్న, గంగరాజు, యోగేందర్, బొడ్డు భిక్షం, ఆరిపెల్లి యాకయ్య, లచ్చయ్య, శేఖర్‌రెడ్డి, చంద్రం, సామల చందు, నరేందర్, ఒరుగంటి శ్రీను, నలమాస వీరభద్రం పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిధుల కేటాయింపుపై హర్షం

కేసముద్రం, జూన్ 14, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పాటు చేసిన కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేయడం పట్ల పట్టణ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేసాయి. ఈమేరకు అమీనాపురంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేసముద్రంను మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో అంతర్గతరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలతో పాటు వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. అందుకు కేసముద్రం మున్సిపాలటీ పరిధి కాంగ్రెస్‌పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కేసముద్రంలో పాలిటెక్నిక్ కాలేజీ, డిగ్రీకాలేజీ, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసి బైపాస్‌రోడ్డును, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కోరుకొండపెల్లి క్రాస్ వరకు బిటి రోడ్డును, 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం పట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌ల విజ్ఞప్తి మేరకు మానుకోట



నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కేసముద్రంను అభివృద్ధిపథంలో నడిపించే అభివృద్ధి ప్రధాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెం శ్రీనివాసరెడ్డి, జన్ను కట్టయ్య, సామ సుధాకర్‌రెడ్డి, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కదరి నాగేంద్రబాబు, లాకావత్ బాలు, భోగం రమాదేవి, కె.యాకయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఆత్మకూరు(ఎం), జూన్ 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రానికి మొదటి దశలో 42 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవగా...మొదటి దశ లబ్ధిదారులు రాగిరు రాములమ్మ భర్త అంజయ్య, కందడి ఇందిర భర్త లక్ష్మారెడ్డిల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి, వేముల గణేష్, తవిటి వనజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం తో సమానం

**రెడ్ క్రాస్ సేవలు గ్రామస్థాయిలో కొనసాగాలి**

భువనగిరి రూరల్ జూన్ 14 ప్రభాతవార్త

:ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సేవసంస్థ ఆధ్వర్యంలో శనివారం రాజభవన్ లో రక్తదాన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకత ను గుర్తించి రెడ్ క్రాస్ చేస్తున్న సేవల లో భాగంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు వారు అందిస్తున్న సేవల గురించి కొనియాడారు.రాజేష్ రెడ్డి,యాదాద్రి జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి, ఎంసీ మెంబర్ మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావు సేవలు అభినందనీయం

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి.**



త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద దేవులపల్లి లో గల డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ ప్లాంట్ హెడ్ గా పనిచేస్తున్న కృష్ణారావు సేవలు అభినందనీయమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెడ్డీస్ లాబ్స్ ఆవరణలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య ఆధ్వర్యంలో జరిగిన కృష్ణారావు సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా ల్యాబ్స్ హెడ్ గా పనిచేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు వారి సంక్షేమం కొరకు ఎంతో కృషి చేసిన ఆయన కార్మికుల వేతన సవరణపై 3 ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లతో పాటు వారి సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూశారన్నారు.ఆయన బదిలీపై వైజాగ్ వెళ్లడం తో హెచ్ ఆర్ మేనేజర్ రవికుమార్ తో కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లాబ్స్ సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు వంశీకృష్ణ, అంజయ్య, రామకృష్ణ, దేవేంద్ర, , ఎ శ్రీనివాస్, కళ్యాణ్ గోపాల్, సింగం సైదులు, రాముడు సత్యానారాయణ, రామక ృష్ణ,చామంతి, ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు

## ఆర్థిక సహాయం అందచేత

ఆత్మకూరు(ఎం), జూన్ 14 ప్రభాతవార్త:

మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన ఆవనగంటి నరేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాని పరమర్శించి ప్రగడ సానిభూతి తెలియజేస్తూ కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో రూ.10000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు.నర్రముల నరసయ్య, జంజీరాల సోమయ్య, ఆవనగంటి సోమయ్య పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ ఎం ఎల్ టి కి దరఖాస్తు చేసుకోండి

కొత్తగూడ జూన్ 14 ప్రభాతవార్త:

202526 విద్యా సంవత్సరానికి గాను కొత్తగూడ మండలంలోని పోలారం కస్తూరిబా పాఠశాలను ఇంటర్ మీడియట్ ఒకేషనల్ గ్రూపుకు అప్‌గ్రేడ్ చేసినట్లు కొత్తగూడ మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ శనివారం తెలిపారు. ఎం ఎల్ టి (మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ) గ్రూప్ మొదటి సంవత్సరంలో బాలికలకు 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మరిన్ని వివరాల కోసం పాఠశాల ప్రత్యేక అధికారి సౌమ్య (9652204182) గారిని సంప్రదించగలరని తెలిపారు.

## స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త

ఈ విద్యాసంవత్సరంలో 4వ తరగతి స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. అడ్మిషన్ల కొరకు ఈనెల 19న గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు తమ సర్టిఫికెట్లతో ఈనెల 15వ తేది సాయంత్రం 5 గంటల లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే ఎంపిక పోటీలకు అర్హులని ఎమ్మీఓ తెలిపారు. అయితే దరఖాస్తులు చేసుకునేందుకు 2016 మే-2017 ఆగస్టు ల మధ్య జన్మించిన వారే అర్హులని, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను ఎంపిక సమయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

## లక్ష్మీపురంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం



నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో గ్రామానికి చెందిన 50 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన సూర్య స్వచ్ఛందసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నేత్రవైద్య శిబిరం నిర్వహించినట్లు కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వాంకుడోతు నవీన్ తెలిపారు. వైద్య శిబిరంలో కంటి శస్త్ర చికిత్స అవసరం ఉన్నట్లు గుర్తించిన 12 మందిని ఆటోలో ఉచితంగా మహబూబాబాద్‌లోని కంటి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో వైద్యుడు నరేందర్ వైద్య పరీక్షలు నిర్వహించగా గ్రామ పెద్దలు బానోతు లక్ష్మణ్, అజ్మీర వంశి, బానోతు ప్రవీణ్‌లు పాల్గొన్నట్లు నవీన్ తెలిపారు.

## మధుయాష్కికి ఘన స్వాగతం పలకాలి

కేసముద్రం, జూన్ 14, ప్రభాతవార్త

ఈనెల 16న కురవి వీరభద్రస్వామి ఆలయ దర్శనానికి విచ్చేస్తున్న టిపిసిసి క్యాంపైనింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకాలని టిపిసిసి ఓబిసి విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ విజ్ఞప్తి చేసారు. ఆరోజు జిల్లాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ పెద్దలు, కార్యకర్తలు, ప్రజా, కుల సంఘాల నాయకులు కురవికి తరలివచ్చి ఆయనకు స్వాగతం చెప్పాలని కోరారు.

## వైభవంగా ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

భువనగిరి రూరల్ జూన్ 14 ప్రభాతవార్త

:రజకుల ఆరాధ్య దైవమైన ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం భువనగిరి చెరువు కట్ట ఆలయం వద్ద శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధోబి వాడనుండి బైండ్ల,కుమ్మరి వాళ్ల ఆధ్వర్యంలో కులం బోనం ఘటంకుండా తీసుకొని రజకులందరూ పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు,

## నీట్2025 ఎంట్రన్స్ ఫలితాలలో ఫైన్ విద్యార్థుల విజయకేతనం

హన్మకొండ బ్యూరో.జూన్14. ప్రభాత వార్త



నీట్2025 ఎంట్రన్స్ ఫలితాలలో ఫైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం విడుదలైన నీట్ ఎంట్రెన్స్ ఫలితాలను పురస్కరించుకొని హనుమకొండలోని ఫైన్ కళాశాలలో ఫైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు మూగుల రమ, ముగుల రమేష్ యాదవ్ లతో కలిసి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూగుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఫైన్ విద్యాసంస్థలు మొదటి నుండి నీట్, జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్డ్‌లో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నామన్నారు. జాతీయస్థాయిలో జి. కీర్తన 498, కె. సహస్ర 497 మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే డి. ఇందు 437, టి. వెంకటశివాని427, కె. శరణ్య 376, టి.హాసిని328 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు 15 మంది విద్యార్థులు 300 మార్కులకు పైగా సాధించి విజయభేరి మోగించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కుమార్ యాదవ్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమములో ఫైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీట్2025 ఫలితాలలో రెజో మెడికాన్ ప్రభంజనం

హన్మకొండ బ్యూరో.జూన్14. ప్రభాత వార్త.



ఎన్. టి. ఎ. విడుదల చేసిన నీట్2025 ఫలితాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రెజో మెడికాన్ వరంగల్ బ్రాంచ్ విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించారని తెలుపుతూ ప్రతిష్టాత్మక వైద్య కళాశాలల్లో సీట్లు సాధించాబోతునరాని రెజో మెడికాన్ విద్య సంస్థల చైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం బి. పూజా(250410326379) 531 మార్కులు, ఆర్. వల్లవి(250410239580) 505 మార్కులు, ఆర్. ఇశ్వవర్(250410972752) 492 మార్కులు మరియు అస్మాత్తున్నిసా(250411193677) 471 మార్కులు సాధించారని వివరిస్తూ, రెజో మెడికాన్ సెంట్రల్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మానేజ్మెంట్ మరియు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వరంగల్ లో బైపీసీ మరియు నీట్ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెజో మెడికాన్ బ్రాంచ్ నుండి నీట్ 2025 ఫలితాల్లో 80 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించారని, అలాగే జిల్లాలోనే అత్యధిక మార్కులు తమ విద్యార్థులే సాధిస్తున్నారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థుల తల్లితండ్రులను, అధ్యాపకులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ... అలాగే ఎల్లప్పుడు సహకారం అందించాలని కోరారు.



# ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు సిద్ధం

**డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్,జిల్లా ఎస్పి.**

**డిజాస్టర్ రెస్పాన్స్ బృందం రామప్ప చెరువులో మాక్ డ్రిల్ నిర్వహణ.**

**మాక్ డ్రిల్ నిర్వహణకు సారథ్యం వహించి ఆర్ఐ తిరుపతి.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త.



ములుగు జిల్లాలో గోదావరి పరివాహక తీర ప్రాంతం ఎక్కువగా ఉండి, కొండలు గుట్టల నడుమ వేగంగా ప్రవహించే వాగు వంకలతో ప్రతి సంవత్సరం ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు వర్షాకాలంలో అతలాకుతలం అవుతున్నాయి. ఇటువంటి ప్రకృతి విపత్తుల నుండి ప్రజలను రక్షించడానికి పోలీస్ శాఖ సన్నద్ధమైంది. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీవ్ర ఇబ్బందులు పడే లోతట్టు ప్రాంతాల ప్రజలకు పోలీసుల సేవలు శ్రీరామరక్ష. క్లిష్ట పరిస్థితులలో ధైర్య సాహసాలు ప్రదర్శించి పోలీసు శాఖ అందించే సేవలు వెలకట్టలేనివి. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గతంలో విపత్తులలో పోలీసులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు జిల్లాలో అనేకం. ఈ క్రమంలో ప్రస్తుత వానాకాలం ప్రారంభమైన సందర్భంలో ములుగు జిల్లాలో ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం సన్నద్ధంగా ఉన్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ ఒ ప్రకటనలో తెలిపారు.

**ప్రకృతి విపత్తులు సంభవిస్తే 100 కి సమాచారం ఇవ్వండి.**

**డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్,జిల్లా ఎస్పి.**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్నది వర్షాకాలమైనందున అతిగా వర్షాలు కురిసి లోతట్టు ప్రాంతాలలో హఠాత్తుగా వరదలు ఏర్పడి ముంపుకు గురయ్యే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అత్యవసర సేవలు అందించేందుకు గాను ములుగు జిల్లాలో, జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ములుగు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల లోతట్టు ప్రాంతాలను, ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజల సహాయార్థం ఈ బృందాలను ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. ముంపు ప్రాంతాల ప్రజలు,లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నట్లయితే వెంటనే వారి పోలీస్ స్టేషన్లకు లేదా 100 నెంబర్ కు చరవాణి ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. తద్వారా తక్కువ సమయంలో ప్రజలను ముంపు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాలకు తరలించడం సులభం అవుతుందని అన్నారు. అలాగే వరదలు ముంచెత్తిన సమయంలో ప్రజలకు ఏ విధంగా సహాయమందించాలనే విషయంపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామప్ప చెరువులో ఆర్ ఐ తిరుపతి ఆధ్వర్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించారు.



# కలసి ఉంటే కలదు సుఖం



**-రాజీ మార్గమే ఉత్తమ మార్గం**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కలసి ఉంటే కలదు సుఖమని, రాజీ మార్గమే ఉత్తమ మార్గం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్ రమేష్ బాబు అన్నారు. రాజీ మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ..చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీ పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ..క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డి.ఎస్.పి. సంపత్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, బెంచి మెంబర్లు సంగేమ్ రవీందర్, ఎం.రజినీకాంత్, మంగళంపల్లి రాజ్ కుమార్, లింగంపల్లి విష్ణు, భూక్యా రమేష్ నాయక్, మొయినుద్దీన్, మచ్చ వసంత, సంధ్య, పోలీసు అధికారులు నరేష్ కుమార్, మల్లేష్, సాంబమూర్తి, న్యాయవాదులు ఎం.డి. రఫీక్, బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

